بِسۡمِ اللّٰہِ الرَّحۡمٰنِ الرَّحِیۡمِ    نَحۡمَدُہٗ وَنُصَلِّیۡ عَلٰی رَسُوۡلِہِ الۡکَرِیۡمِ    وَعَلٰی عَبۡدِہِ الۡمَسِیۡحِ الۡمَوۡعُوۡد

وَلَقَدۡ نَصَرَکُمُ اللّٰہُ بِبَدۡرٍ وَّاَنۡتُمۡ اَذِلَّۃٌ (ఆలె ఇమ్రాన్:124)

సంపాదకులు:
సయ్యద్ రసూల్
నియాజ్
ఉపసంపాదకులు:
ముహమ్మద్
అక్బర్

# బదర్
తెలుగు వార పత్రిక
Weekly
BADAR
Qadian
Telugu

సంపుటి
5
సంచిక
34
వార్షిక చందా
500/-రూ॥

www.akhbarbadrqadian.in

20 ఆగష్టు 2020, 29 జుల్ హజ్ 1441, హి.ఖ 20 జహూర్ 1399, హి.శ.


## అహ్మదియ్యా వార్తలు

సయ్యద్నా హజ్రత్ అమీరుల్ మోమినీన్ అయ్యదహుల్లాహ్ తాలా బినస్రిహిల్ అజీజ్, అల్లాహ్ తాలా దయతో క్షేమంగా యున్నారు. **(అల్ హందులిల్లాహ్)**

జమాఅత్ సభ్యులు హుజూరె అన్వర్ గారి ఆయురారోగ్యముల కొరకు, ఉన్నత ఆశయ సాధనాల కొరకు, వారి ప్రత్యేక రక్షణ కొరకు దుఆలు చేయగలరు. అల్లాహ్ తాలా హుజూర్ ను అనుక్షణం రక్షించుచూ దైవదూతలతో సహాయ, సహకారములు అందించుగాక! *(ఆమీన్)*.

اَللّٰھُمَّ اَیِّدۡ اِمَامَنَا بِرُوۡحِ الۡقُدُسِ
وَبَارِکۡ لَنَا فِیۡ عُمُرِہٖ وَاَمۡرِہٖ

## పవిత్ర ఖుర్ఆన్ బోధనలు

یٰۤاَیُّھَا الَّذِیۡنَ اٰمَنُوۡا لَا تَاۡکُلُوۡۤا اَمۡوَالَکُمۡ بَیۡنَکُمۡ بِالۡبَاطِلِ اِلَّاۤ اَنۡ تَکُوۡنَ تِجَارَۃً عَنۡ تَرَاضٍ مِّنۡکُمۡ ۟ وَلَا تَقۡتُلُوۡۤا اَنۡفُسَکُمۡ ؕ اِنَّ اللّٰہَ کَانَ بِکُمۡ رَحِیۡمًا ○(النساء:30)

'' ఓ విశ్వాసులారా! ధర్మహీన పద్ధతులతో మీ ఆస్తులను పరస్పరము కాజేయకుడు. మీ పరస్పర అంగీకారముతో చేయు వ్యాపారమైనచో (మీకు అధికారము గలదు.) మిమ్ములను మీరు ఆర్థికముగా చంపుకొనకుడు. నిశ్చయముగా అల్లాహ్ మీ పట్ల కనికరము చూపును. (నిసా: 30)

**ఒకవేళ ఈ సేవకుడు మసీహ్ మౌవూద్ కానిచో మీరందరు మసీహ్ మౌవూద్‌ను ఆకాశం నుండి ద్రించి చూపగలరు. మీరు సత్యవంతుల కుమారులే అయినచో మస్జిద్‌లో కూర్చొని ఆవేధన చెందుతు రోధించండి. తద్వారా ఈసా ఇబ్నె మరియం దైవదూతల భుజములపై చేతులుపెట్టి ఆకాశం నుండి దిగివచ్చును గాకా! . మరియు మీరు సత్యవంతులగుదురు గాకా!.**

**ఉపదేశము: హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం**

ఏవరైతే నన్ను మసీహ్ మౌవూద్‌గా స్వీకరించారో మరి ఏవరైతే నన్ను తిరస్కరించారో వీరిరువురిలో సామిప్యులు, అనుబంధ అదృష్టవంతులని ఏవరిని అందురు? గుర్తుంచుకొనవలసినది ఏమనగా; సంపూర్ణముగా వెలుగులోనికి వచ్చిన విషయం ఇది. ఏవరైతే ఈ సేవకున్ని మసీహ్ మౌవూద్‌గా స్వీకరిస్తారో వారు అన్ని రకాల ఆపధల నుండి రక్షించబడుతారు, నిరపరాదుల నబడుతారు. మరియు ఏన్నో రకాల పుణ్యాలకు, ఫలాలకు, విశ్వాస పటిష్టతకు వారు అర్హులగుదురు.

ప్రథమముగా వారు తమ సోదరునిపై సద్భావమును కల్గియుండిరి. అంతేగాకా తమ సోదరున్ని మోసకారుడని గాని లేదా అసత్యపరుడని గాని భావించలేదు. మరియు వారి హృదయములో అతనిని గూర్చి ఎలాంటి అనుమానములకు చోటు ఇవ్వలేదు. ఈ కారణంగానే ఒక సోదరునిపై సద్భావమును కల్గిన వారికి లభించే పుణ్యఫలముకు వారు అర్హులగుదురు.

ద్వితియముగా వారు సత్యమును స్వీకరించు సమయంలో హేళనచేయు వారు ఎవరి హేళనకు వారు భయపడలేదు. అంతేగాక వారి మనోవాంఛలు వారిపై ఆధిక్యతను పొందలేక పోయాయి. మరియు వారు సన్మార్గమును గుర్తించి ఒక దైవ సందేశకుని సందేశమును స్వీకరించిరి. మరియు ఏలాంటి ఆటంకములకు కూడ భయపడలేదు. ఈ కారణంగానే వారు పుణ్యఫలములకు అర్హులైరి.

తృతియముగా వారు భవిష్యవాణి ప్రకారముగా విశ్వసించినందున వేచియున్నవారిలో ఏదో ఒకరోజు కల్గే చెడు ఆలోచనల నుండి మరియు ఆ ఆలోచనల వలన చివరికి విశ్వాసాన్నే కోల్పోయే స్థితినుండి వారు విముక్తి పొందారు. అంతేగాకా ఆ పుణ్యాత్ములు పైన పేర్కోనబడిన ఆపదల నుండి విముక్తి పొందడమెగాకా దేవుని నిదర్శనము, అతని ప్రవక్త భవిష్యవాణిని తమ జీవితంలో పూర్తిఅవడాన్ని చూసి వారి విశ్వాసంలో చాలావృద్ధి చెందారు. అంతేగాకుండ వారి విశ్వాసము ఒక విజ్ఞాన రూపాన్ని దాల్చినది. భవిష్యవాణి పట్ల వారి హృదయములో తలెత్తె మరియు భవిష్యవాణి పూర్తియైన తదుపరి తలెత్తని ఆశ్చర్యములన్నింటి నుండి వారు స్వేఛ్చను పొందారు.

చతుర్ధముగా వారు దేవుడు పంపిన భక్తుడిని విశ్వసించి కర్మలలో కేవలం ధిక్కరించడం, అసత్యమాడడం తప్ప మరొకటి తెలియని అవిశ్వాసుల కొరకు సిద్దపర్చిన దైవ ఆగ్రహం నుండి, కఠినత్వం నుండి వారు తప్పించుకొన్నారు.

పంచమముగా వారు సత్పుర్షులకు, ఇతరులపై సద్భావమును కల్గిన వారికి, దైవ సందేశహరులను స్వీకరించిన వారికి లభించే పుణ్యఫలాలను, అదృష్టములను పొందుదురు.

ఇన్షా అల్లాహ్ ఈ ప్రయోజనాలన్ని ఏవరైతే నన్ను స్వీకరించిరో ఆ అదృష్టవంతు లందరికి దైవా నుగ్రహముతో తప్పక లభించును. కాని ఏవరైతే స్వీకరించరో వారు ఈ ప్రయోజనాలన్నింటి పొందలేరు. అంతేగాకా స్వీకరించినచో ధర్మమునకు నష్టము వాటిల్లుననే వారి భయం కూడ వ్యర్ధమైనదే. ధర్మమునుకు నష్టము ఏవిధముగా వాటిల్లుననేది నాకు అర్దం కావడం లేదు. ఒకవేళ నేను ఇస్లాం విద్యకు భిన్నమైన ఆధేశాలు ఇచ్చినచో లేదా నూతన విధానాలపై బలవంతముగా ఆచరింపజేసినచో నష్టము వాటిల్లును. ఉదా॥ ఏదేని నిషేదితాన్ని శాస్రీయమని, శాస్రీయాన్ని నిషేదితమని ప్రకటించినచో లేదా విముక్తిని కల్పించే విశ్వాస సూత్రాలలో ఏవైన మార్పులు చేసినచో, లేదా నమాజ్, రోజా, జకాత్, హజ్ వంటి ఇస్లామియ చట్టంలో ఏవైన వృద్ధిచేసిన, తగ్గించినచో అనగా 5 పర్యాయముల నమాజ్‌లను 10 చేసినచో, లేదా 2 పర్యాయములకే తగ్గించినచో, 1 మాసపు ఉపవాస దీక్షలను 2 మాసాలకు పెంచినచో లేదా అంతకన్న తగ్గించినచో ఖచ్చితంగా నష్టము వాటిల్లును. అంతేగాకా ఇది నాస్తికము, అధర్మము కూడ. కాని ఈ సేవకుడు అన్ని స్థితులలోను పదే పదే ఈవిషయమును వల్లించుచున్నాడు; ఓ సోదరులారా! నేను ఎలాంటి నూతన ధర్మమును, నూతన విద్యను తీసుక రాలేదు. నేను కూడ మీ సమాజపు వ్యక్తినే, మీవలే ఒక ముసల్మానుడిని. మన ముస్లింలందరికి ఖుర్ఆన్ గ్రంధము తప్ప మరో ఆచరణాత్మకమైన, ఇతరులను ఆచరింపజేయు గ్రంధము లేదు. మనము అనుసరించడానికి లేదా ఇతరులను అనుసరింప జేయడానికి గౌరవనీయలైన ఖాతముల్ ముర్సలీన్, అహ్మద్-ఎ-అరబి సల్లల్లాహు అలైహి వసల్లం తప్ప మనకు మరో మార్గ దర్శకుడు, విశ్వాసభరితుడు లేరు. అట్టి సందర్భమున ఒక ధార్మికునికి నా ఈ ప్రకటణపైన ఏదైతే దైవ వాణి ఆధారంగా చేయబడినదో విశ్వసించడంలో భయం ఏందుకు. అనుకోని సందర్భాలలో ఒకవేళ నా ఈ ఆధ్యాత్మిక స్వప్నంలు, దైవ వాణీలు సరైనవి కానిచో, మరియు ఏ ఆదేశం నాకు లభించుచున్నదో దానిని అర్దం చేసుకోవడంలో పొరపాటు జరిగినచో అందులో మీ తప్పిదము ఏమి ఉండదు కదా!. లేక దేనిద్వార నైతే ధర్మమునకు చిల్లులు పడునో అట్టి ఆంశమును అతడు స్వీకరించడం జరిగినదా?. ఒకవేళ మన జీవితంలోనే వాస్తవముగా హజ్రత్ మసీహ్ ఇబ్నె మరియం ఆకాశం నుండి దిగినచో బాహ్య, అంతరంగిక కన్నుల సాక్షిగా అందరికన్న ముందుగా మేము మరియు మా సంఘం వారందరు వారిని స్వీకరించేదము.


జమీల్ అహ్మద్ నాసిర్, ప్రింటర్ పబ్లిషర్ గారు ఫజ్లె ఉమర్ ప్రింటింగ్ ప్రెస్ ఖాదియాన్‌లో ముద్రించి అఖ్బారె బదర్ ఖాదియాన్ కార్యాలయము నుండి ప్రచురించిరి. ప్రోపరైటర్, నిగ్రాన్ బదర్ బోర్డ్ ఖాదియాన్

# జుమా ప్రసంగము

గత జుమాలో తెల్పినట్లుగా బనూ ఖురైజ చేసిన ద్రోహానికి శిక్ష విధించాలని అహ్‌జాబ్ యుద్ధం తరువాత అల్లాహ్ తాలా ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లంను ఆదేశించాడు. ఆ క్రమంలోనే వారి కోటలను కట్టడి చేయడం జరిగింది. చివరికి వారు అనగా బనూ ఖురైజ తెగవారు యుద్ధానికి స్వస్తి చేప్పి హజ్రత్ సఅద్ రజితో తీర్పును చెప్పించుకొనుటకు సుముఖతను తెల్పినారు. వారి కోరిక మేరకు హజ్రత్ సఅద్ రజి తీర్పునిచ్చాడు.

అహ్‌జాబ్ యుద్ధం కొనసాగిన ఇరవై రోజుల తరువాత ముసల్మానులు తృప్తిగా శ్వాస తీసుకోవడం ప్రారంభించారు. కాని బనూ ఖురైజ తెగను కూడ శిక్షించవలసి యున్నది. ఎందుకనగా వారు చేసిన ద్రోహం మరిచిపోవునంత సామాన్యమైనది కాదు. రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం అహ్‌జాబ్ యుద్ధం నుండి తిరిగి వస్తూనే తమ అనుచరులకు “మీరు మీ ఇళ్ళలో విశ్రాంతి తీసుకోకండి, సాయంత్రం కన్న ముందే మనం బనూ ఖురైజ కోటలను చుట్టు ముట్టాలి” అని ఆదేశాలిచ్చారు.

సఅద్ రజి బనూ ఖురైజ కోటల వద్దకు చేరుకునే సరికి ఒకవైపు బనూ ఖురైజ తెగవారు కోట గోడలకు ఆనుకొని నిలబడి సఅద్ రజి కొరకు ఎదరు చూస్తున్నారు. మరోవైపు ముసల్మానులు కూర్చొని ఉన్నారు. ముందుగా సఅద్ రజి తమ తెగవారందరితో నేను ఇచ్చునట్టి తీర్పును మీరు అంగీకరిస్తారా? అని ప్రశ్నించెను. అందుకు వారందరు అంగీకరిస్తాము అని సమాధానమిచ్చారు.

మొత్తానికి బనూ ఖురైజా విషయంలో హజ్రత్ సఅద్ బిన్ ముఆజ్ కు ఎంత వరకు సంబంధము ఉండెనో అంతవరకే ఇక్కడ మాట్లాడుకోవడం సమంజసం. హజ్రత్ సఅద్ బిన్ ముఆజ్ రజి గారి గురించి మరి కొంత భాగం మిగిలి యున్నది. ఇన్షా అల్లాహ్ తరువాత ప్రస్తావించెదను.

ఇప్పుడు నేను కొన్ని రోజుల క్రితం మృతి చెందిన కొందరు మృతుల ప్రస్తావన చేయుదును. ఇన్షా అల్లాహ్ జుమా నమాజ్ తరువాత పరోక్ష జనాజా నమాజ్ కూడ చదువించెదను. మొదటి జనాజ గౌ॥ హాజియ రఖియా ఖాలిద్ గారిది. వీరు ఘానాకు సదర్ లజ్నా ఇమాఅల్లాహ్‌గా సేవలందిస్తున్నారు. వీరు జూన్ 30వ తేదిన 65 సంవత్సరాల వయస్సులో మృతి చెందారు. రెండవ జనాజ గౌ॥ సఫియా భేగం గారిది. వీరు దివంగతులైన గౌ॥ షేక్ ముబారక్ అహ్మద్ పూర్వపు ముబల్లిఘ్ సిల్‌సిలా ఆఫ్రికా, ఇంగ్లాండ్, అమెరికా గారి భార్య. వీరు జూన్ 27వ తేదిన 93 సంవత్సరాల వయస్సులో మృతి చెందారు. మూడవ జనాజ నమాజ్ గౌ॥ అలీ అహ్మద్ రిటైర్డు ముఅల్లిమ్ వఖ్ఫే జదీద్ గారిది. వీరు జూన్ 18న 86 సంవత్సరాల వయస్సులో మృతి చెందారు. మరోక జనాజ గౌ॥ రఫిఖా బిబి గారిది. వీరు బషీర్ అహ్మద్ డోగర్ గారి భార్యామణి. వీరు అహ్‌మది పూర్ నార్వాల్ జిల్లాకు చెందినవారు. వీరు మే 22న మృతి చెందారు. ఇన్నా లిల్లాహి వ ఇన్నా ఇలైహి రాజివూన్.

**సయ్యద్నా అమీరుల్ మోమినీన్ హజ్రత్ మిర్జా మస్రూర్ అహ్మద్ ఖలీఫతుల్ మసీహుల్ ఖామిస్ అయ్యదహుల్లాహు తఆలా బినస్రిహిల్ అజీజ్ క్రీ.శ 10 జులై 2020,(10 వఫా 1399 హి.ష) తేదిన మస్జిద్ ముబారక్ ఇస్లామాబాద్‌లో ప్రసంగించిన జుమా ఖుత్బా.**

أَشْهَدُ أَنْ لَّا إِلٰهَ إِلَّا اللّٰهُ وَحْدَهٗ لَا شَرِيكَ لَهٗ وَأَشْهَدُ أَنَّ مُحَمَّدًا عَبْدُهٗ وَرَسُولُهٗ

أَمَّا بَعْدُ فَأَعُوذُ بِاللّٰهِ مِنَ الشَّيْطٰنِ الرَّجِيمِ - بِسْمِ اللّٰهِ الرَّحْمٰنِ الرَّحِيمِ

اَلْحَمْدُ لِلّٰهِ رَبِّ الْعَالَمِيْنَ. اَلرَّحْمٰنِ الرَّحِيْمِ. مٰلِكِ يَوْمِ الدِّيْنِ.

اِيَّاكَ نَعْبُدُ وَاِيَّاكَ نَسْتَعِيْنُ. اِهْدِنَا الصِّرَاطَ الْمُسْتَقِيْمَ.


صِرَاطَ الَّذِيْنَ اَنْعَمْتَ عَلَيْهِمْ غَيْرِ الْمَغْضُوْبِ عَلَيْهِمْ وَلَا الضَّآلِّيْنَ.

గత జుమాలో తెల్పినట్లుగా బనూ ఖురైజ చేసిన ద్రోహానికి శిక్ష విధించాలని అహ్‌జాబ్ యుద్ధం తరువాత అల్లాహ్ తాలా ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లంను ఆదేశించాడు. ఆ క్రమంలోనే వారి కోటలను కట్టడి చేయడం జరిగింది. చివరికి వారు అనగా బనూ ఖురైజ తెగవారు యుద్ధానికి స్వస్తి చేప్పి హజ్రత్ సఅద్ రజితో తీర్పును చెప్పించుకొనుటకు సుముఖతను తెల్పినారు. వారి కోరిక మేరకు హజ్రత్ సఅద్ రజి తీర్పునిచ్చాడు. ఆ యుద్ధాన్ని గూర్చి వివరముగా తెల్పుచూ హజ్రత్ ముస్లేహ్ మౌవూద్ రజి ఒక సందర్భములో ఈ విధముగా తెల్పినారు:

అహ్‌జాబ్ యుద్ధం కొనసాగిన ఇరవై రోజుల తరువాత ముసల్మానులు తృప్తిగా శ్వాస తీసుకోవడం ప్రారంభించారు. కాని బనూ ఖురైజ తెగను కూడ శిక్షించవలసి యున్నది. ఎందుకనగా వారు చేసిన ద్రోహం మరిచిపోవునంత సామాన్యమైనది కాదు. రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం అహ్‌జాబ్ యుద్ధం నుండి తిరిగి వస్తూనే తమ అనుచరులకు “మీరు మీ ఇళ్ళలో విశ్రాంతి తీసుకోకండి, సాయంత్రం కన్న ముందే మనం బనూ ఖురైజ కోటలను చుట్టు ముట్టాలి” అని ఆదేశాలిచ్చారు. ఆపై హుజూర్ (స) హజ్రత్ అలీ రజిని “ వారు ఒప్పందానికి వ్యతిరేకముగా ఎందుకు నదుచుకున్నారో” అడిగి తెలుసుకొమ్మని బనూ ఖురైజ తెగ వద్దకు పంపినారు. బనూ ఖురైజ వారు తాము చేసిన పనికి సిగ్గుపడుటకు, క్షమాపణలు కోరుటకు, మరేదైన కారణంను చూపించుటకు బదులు హజ్రత్ అలీ రజిని మరియు వారి మిత్ర బృందాన్ని తిట్టడం ప్రారంభించారు. అంతేగాకా రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం మరియు హుజూర్ (స) కుటుంబ సభ్యురాల్లను దూషించసాగారు. అంతకు మించి ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం ఎవరో మాకు తెలియదు. వారితో మేము ఎలాంటి ఒప్పందం చేసుకోలేదని పొగరుతో సమాధానమిచ్చారు. వారి సమాధానాలను ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లంకు వినిపించుటకు హజ్రత్ అలీ రజి తిరిగి వస్తుండగా, మార్గ మధ్యలోనే రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం తమ అనుచరులతో యూదుల కోటల వైపు రావడంను చూశారు. ఒకవైపు యూదులు దూర్భాషలాడు చుండిరి. పైగా రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం గారి సతీమణులు, కుమార్తేల పట్ల అసభ్య పదజాలంను పలుకుచుండిరి. కావున వారి అట్టి అసభ్య పదజాలంను విన్నచో రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లంకు బాధ కల్గుతుందనే ఆలోచనలతో హజ్రత్ అలీ రజి ఓ రసూలుల్లాహ్! ఈ పోరాటానికి మేము సరిపోతాము, మీరు ఇంటికి వెళ్ళండి అని విన్నవించు కున్నారు. అందుకు రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం వారు తిడుతున్నారనే విషయాన్ని నేను అర్థం చేసుకోగలను. వారి తిట్లు నా చెవిలో పడకూడదని నీవు భావిస్తున్నావు కదా అని ప్రశ్నించగా, హజ్రత్ అలీ రజి ఓ రసూలుల్లాహ్! మీరు చెప్పినట్లుగానే అవును, అని సమాధాన మిచ్చారు. అప్పుడు రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం “వారు తిట్టినచో ఏమవుతుంది?. మూసా అ ప్రవక్త వారి జాతికి చెందినవాడే కదా, వారిని ఇంతకన్న ఎక్కువగా బాధించారు” అని తెల్పుచూ హుజూర్ (స) అక్కడి నుండి యూదుల కోటల వైపు బయలుదేరారు. కాని అప్పటికే యూదులు కోట ద్వారాలు మూసివేసారు. అలా వారు కోటలోనే దాక్కొని

ముసల్మానులతో యుద్ధాన్ని ప్రారంభించారు. ఆ యుద్ధంలో వారి మహిళలు కూడ పాల్గొన్నారు. కోట గోడల క్రింద ముసల్మానులు సేదా తీరుచుండగా , కోట గోడపై నుండి ఒక యూద మహిళ ఒక బండరాయిని క్రిందికి వేయగా ఒక ముసల్మానుడు అమరుడైనాడు. కాని కొన్ని రోజుల ముట్టడి తరువాత ఇంకా చాలాకాలం వరకు ఇలా బంధీలుగా ఉంటూ యుద్ధం చేయడం సాధ్యం కాదని భావించిన యూదులు సంప్రదింపుల కొరకు వారికి మిత్రులైన మరియు ఔస్ తెగ నాయకులైన అబూ లుబాబ రజి అన్సారిని పంపించమని రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లంతో విన్నవించు కోవడం జరిగింది. ఫలితముగా హుజూర్ (స) అబూ లుబాబను వారి వద్దకు పంపించారు. అప్పుడు యూదులు అబూ లుబాబతో " తుది తీర్పు చేయు అధికారమును నాకు అప్పగించి మీరు ఆయుధాలను వదలి వేయండి " అని ముహమ్మద్ రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం చేస్తున్న సూచనలు మేము విశ్వసించాలా? అని ప్రశ్నించారు. అందుకు అబూ లుబాబ రజి నోటితో అవును అని సమాధానమిస్తూ, తన వ్రేలుతో మెడను కోసినవేసినట్లుగా సైగ చేసెను. వాస్తవానికి అప్పటి వరకు రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం గారు తమ తీర్పును గూర్చి ఎలాంటి సంకేతమును బహిర్గతం చేయలేదు. కాని అబూ లుబాబ రజి మాత్రం చేసిన తప్పుకు శిక్షగా అనగా యూదులు చేసిన తప్పుకు శిక్షగా మరణ శిక్ష కాకుండా ఇంకా ఏం తీర్పు ఉంటుంది అని భావించి వెనుక ముందు ఆలోచించకుండా సంజ్ఞలతో వారికి ఒక విషయాన్ని తెలిపెను. చివరికి ఆ విషయమే వారి అనగా బనూ ఖురైజ వినాశనానికి కారణమైంది. ఆ విషయాన్ని గ్రహించిన తరువాత మేము ముహమ్మద్ రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం గారి తీర్పును అంగీకరించము అని యూదులు తెలియజేశారు. ఒకవేళ యూదులు హుజూర్ (స) గారి తీర్పును అంగీకరించుటకు సముఖతను చూపిఉంటే వారికి కూడ బహుశా ఇతర యూద జాతులను మదీనా నుండి వెలివేసినట్లుగా వెలివేయునట్టి తీర్పు ఇవ్వబడేది. కాని వారి దుదృష్టం కొద్దీ వారు " మేము ముహమ్మద్ రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం గారి తీర్పును అంగీకరించుటకు సిద్ధముగా లేము అని తెల్పుచూ మేము మా మిత్రపక్షమైన ఔస్ తెగ నాయకులు హజ్రత్ సఅద్ బిన్ ముఆజ్ రజి తీర్పును అంగీకరించెదము, వారు ఏ తీర్పునిచ్చినను మేము అంగీకరించెదము" అని రాయభారాన్ని పంపినారు. కాని అప్పటికే యూదులలో భిన్నాభిప్రాయాలు వ్యక్తమవడం ప్రారంభించాయి. పరస్పరం విభేదించుకోసాగారు. యూదులలో కొందరు " మన జాతి ద్రోహానికి పాల్పడింది. మనం ద్రోహం చేశామనే విషయం ఎంతో స్పష్టముగా బహిర్గతమవుతుంది. ముసల్మానుల నడవడిక ద్వారా వారి ధర్మము సత్యమైనదని నిరూపిత మవుతుంది" అని తెల్పి, వారు తమ ధర్మాన్ని వీడి, ఇస్లాం ధర్మమును స్వీకరించారు. అనగా విభేదించిన వారు. ఈ క్రమంలోనే యూదుల నాయకులలో ఒకరైన అమ్రూ బిన్ సౌదా రజి తమ జాతి వారిని ఉద్దేశించి " మీరు ద్రోహానికి పాల్పడ్డారు, ఒప్పందాన్ని వ్యతిరేకించారు. కావున మీరు ఇస్లాంనైన స్వీకరించండి, లేదా జుట్టు పన్నును అయినా కట్టండి." అని సలహాఇచ్చెను. అందుకు యూదులు "మేము ఇస్లాంను స్వీకరించము, జుట్టు పన్ను కూడ కట్టము. దాని కంటే చనిపోవడమే ఉత్తమము" అని సమాధానమిచ్చెను. అప్పుడు అమ్రూ బిన్ సౌదా రజిఅలా అయినచో మీకు నాకు ఎలాంటి సంబంధం లేదు అని ప్రకటించెను. వారికి అతడు నచ్చజెప్పిన కూడ వారు వినలేదు.

అందుకే ఇక మీకు నాకు ఎలాంటి సంబంధం లేదు, ఇకపై నేను మీతో పాటు ఈ కోటలో ఉండను అని ప్రకటించి, కోటి నుండి బయటికి ప్రయాణమైనాడు. వారు కోటలో నుండి బయటికి వస్తుండగా ముహమ్మద్ బిన్ ముస్లమా రజి నాయకత్వం వహిస్తున్న ముస్లిం సైన్యం వారిని చూసి నీవు ఎవరు? అని ప్రశ్నించెను. అందుకు అతడు నేను ఫలాన వ్యక్తి అని సమాధానమిచ్చెను. అప్పుడు ముహమ్మద్ బిన్ ముస్లమ " అల్లాహుమ్మ లా తహ్‌రిమ్‌ని ఇఖాలత అసరాతిల్ కిరామి" అనగా మీరు క్షేమముగా వెళ్ళిపోండి అని దీవించెను. ఆపై హజ్రత్ ముహమ్మద్ బిన్ ముస్లమా రజి అల్లాహ్ తఅలతో " ఓ అల్లాహ్! ఉత్తముల పొరపాట్లను కప్పిపుచ్చునట్టి సత్కార్యము నుండి నన్ను ఎన్నడు దూరము చేయకుము" అని దుఆ చేసి, మరల ఇట్లనెను: ఈ వ్యక్తి తన తప్పిదాలపై, తన జాతి వారి తప్పిదాలపై చింతిస్తున్నాడు. కావున అతనిని క్షమించి వేయడమే మన ఉత్తమ లక్షణం. అందుకే నేను అతనిని బంధించకుండా వదిలి వేస్తున్నాను. అల్లాహ్ తాలా ఎల్లప్పుడు నాకు ఇలాంటి సత్కార్యములను ఆచరించు భాగ్యమును అనుగ్రహించుగాకా!. ఎలాంటి దుర్మార్గపు ఆలోచన లేకుండెను. రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లంకు ఈ విషయమును గూర్చి తెలిసినప్పుడు హుజూర్ (స) ముహమ్మద్ బిన్ ముస్లమాను మందలించ లేదు. నీవు అతనిని ఎందుకు పట్టుకోలేదు? నీవు ఆ యూదుడిని ఎందుకు వెళ్ళనిచ్చావు? అని ప్రశ్నించలేదు. పైగా వారి పనిని మెచ్చుకున్నారు. నీవు చాలా మంచి పని చేశావు అని హుజూర్ (స) వారిని ప్రశంసించారు. ఈ ఘటన ఒకరి వ్యక్తిగతానికి సంబంధించినది. కాని బనూ ఖురైజ ఒక తెగ దృష్ట్యా మొండి వైఖరినే కొనసాగిస్తున్నది. కాని ఒకరిద్దరు మాత్రం వారి వ్యవహారమును తప్పు బట్టారు. అందుకే వారు ముసల్మానులతో మరల ఒప్పందం చేసుకోవాలని, ముసల్మానులు చెప్పినట్లుగా వినాలని తమ అభిప్రాయాలను వినిపించారు. కాని ఇవి ఒకరిద్దరి వ్యక్తి గత అభిప్రాయాలుగానే మిగిలి పోయాయి. కాని జాతి దృష్ట్యా వారు రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం గారి తీర్పును వినుటకు ఏ మాత్రం సిద్ధముగా లేరు. రసూలే కరీం సల్లల్లాహు అలైహి వసల్లం తీర్పును ఏ మాత్రం వినము అని తెల్పుచూ, సఅద్ రజి తీర్పుకోసం నిరీక్షించసాగిరి. యూదులు రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం గారి తీర్పును అంగీకరించుటకు గాని, వారిని ఒక న్యాయమూర్తిగా స్వీకరించుటకు గాని, వారిని ఇరుపక్షాల మధ్య వర్తిత్వం కొరకు ఎంచుకొనుటకు గాని ఇష్టపడడం లేదు. కేవలం సఅద్ రజియే తీర్మాణించును అని వారి అభిష్టమును తెల్పసాగిరి. యూదుల అభ్యర్థనను కూడ రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం అంగీకరించారు. సఅద్ రజి యుద్ధంలో గాయపడ్డారు. అందుకే వారికి " బనూ ఖురైజ వారు నీ తీర్పునే అంగీకరించుటకు సిద్ధముగా ఉన్నారు. కావున వచ్చి తీర్పునివ్వుము " అని సమాచారమును అందించడం జరిగింది. ఈ ప్రకటన వెలువడగానే బనూ ఖురైజకు మిత్ర పక్షముగా ఉన్నటు వంటి ఔస్ తెగలో కొందరు సఅద్ రజ వద్దకు పరుగెత్తుకుంటూ వెళ్ళారు. ఖజ్‌రజ్ తెగవారు తమ మిత్రపక్షమైన యూదులను ఎల్లప్పుడు శిక్షల నుండి కాపాడుకుంటూ వచ్చేవారు. కావున నీవు కూడ మన మిత్ర పక్షమైన తెగవారికి అనుకూలముగానే తీర్పునివ్వుము అని పదే పదే ఒత్తిడి తెచ్చుటకు ప్రయత్నించారు. సఅద్ రజి గాయాల వలన తన సవారిపై కూర్చొని బనూ ఖురైజ కోటల వైపు బయలు దేరాడు. వారి తెగవారు వారికి కుడి ఎడమల వైపు పరుగెత్తుకుంటూ వస్తున్నారు. వస్తూ వస్తూ





బనూ ఖురైజకు వ్యతిరేకముగా తీర్పును ఇవ్వకూడదని విన్నవించుకున్నారు. కాని సఅద్ రజి మాత్రం ఎవరికైతే బాధ్యతనివ్వడం జరుగుతుందో వారు న్యాసులవుతారు అని సమాధానమిచ్చారు. కావున వారు న్యాయబద్ధముగా తీర్పునివ్వాలి. నేను కూడ న్యాయబద్ధముగానే తీర్పునిస్తాను అని అన్నారు.

సఅద్ రజి బనూ ఖురైజ కోటల వద్దకు చేరుకునే సరికి ఒకవైపు బనూ ఖురైజ తెగవారు కోట గోడలకు ఆనుకొని నిలబడి సఅద్ రజి కొరకు ఎదురు చూస్తున్నారు. మరోవైపు ముసల్మానులు కూర్చొని ఉన్నారు. ముందుగా సఅద్ రజి తమ తెగవారందరితో నేను ఇచ్చునట్టి తీర్పును మీరు అంగీకరిస్తారా? అని ప్రశ్నించెను. అందుకు వారందరు అంగీకరిస్తాము అని సమాధానమిచ్చారు. ఆ తరువాత సఅద్ రజి బనూ ఖురైజ వారిని ఉద్దేశించి నేను ఇచ్చునట్టి తీర్పును మీరు అంగీకరిస్తారా? అని ప్రశ్నించగా. వారు కూడ అంగీకరిస్తాము అని సమాధానమిచ్చారు. మరల సిగ్గుతో తమ చూపులను క్రిందికి మళ్ళిస్తూ, చిహ్నల ద్వారా రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం కూర్చున్న చోట ఉన్నవారందరిని కూడ " ఇక్కడ కూర్చున్న వారందరు కూడ అనగా ఆఁ హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లంను కూడ తీర్పును అంగీకరిస్తామని వాగ్దానం చేయుచున్నారా? అని ప్రశ్నించెను. ఒకవైపు సిగ్గు మరోవైపు బిడియం ఉన్నందున చూపులను క్రిందికి మరలించెను. కాని ఒక న్యాయమూర్తి స్థానంలో ఉన్నందున వారిని కూడ అడిగి తెలుసుకోవాలి కావున అడుగవలసి వచ్చింది. అందుకే తల క్రిందికి వేసుకొని సంజ్ఞలతో వారిని అడిగెను. అందుకు రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం కూడ అవును అని సమాధానమిచ్చారు. అలా సఅద్ రజి మూడు వర్గాల వారి నుండి అంగీకారం తీసుకున్న తరువాత సఅద్ రజి బైబిల్ ప్రకారం తీర్పునిచ్చారు. బైబిల్‌లో ఈ విధముగా గలదు:

నీవు ఏదేని నగరానికి యుద్ధం చేయుటకు వచ్చినచో వారికి ముందుగా శాంతి సందేశమును పంపించుము. అప్పుడు నీకు సమ్మతమైన సమాధానము వచ్చి, నీ కొరకు ద్వారములు తెరవబడినచో ఆ నగరంలో ఉన్న సంపదంతయు నీకే చెందుతుంది. అక్కడి వారు నీకు సేవలు చేస్తారు. ఒకవేళ వారు నీతో శాంతి ఒప్పందంను తిరస్కరించి, యుద్ధం చేయుటకు సిద్ధపడినచో నీవు వారి కోటలను ముట్టడించుము. దేవుడు నీకు ఆ నగరముపై విజయం చేకూర్చునంత వరకు నీవు అక్కడి పురుషులను ఖడ్గంతో హతమార్చుము. కాని మహిళలను, బాలలను, జంతువులను మరియు ఆ నగరంలో ఉన్నదంతయు నీకే చెందును. అలా నీ శత్రువుల సంపదను నీ దేవుడు నీకు అనుగ్రహించినందున అందులో నుండి తినుము. అదే విధముగా నీకు దూరములో ఉన్నటు వంటి ఇతర నగరాలను కూడ , ఈ జాతులకు చెందిన వారు కానిచో వీరితో వ్యవహరించినట్లే వ్యవహరించుము. కాని ఆయా నగరాలలో ఉన్నటువంటి సంపదను నీ దేవుడు నీకు అప్పగించినప్పుడు అక్కడ శ్వాస తీసుకొను ఏ ప్రాణిని కూడ వదిలి పెట్టకుము. వాటినన్నింటిని నీవు ఆధీనపర్చుకొనుము....

(ఇస్తస్నా అధ్యాయం 20, వచనం 10-17)

ఇవి బైబిల్ పదాలు. సఅద్ రజి ఆ పదాలను చదివి అందుకు అనుగుణముగానే తీర్పునిచ్చారు. బైబిల్‌లో ఉన్నటువంటి ఈ తీర్పు ప్రకారం ఒకవేళ యూదులు విజయం సాధించి, ముసల్మానులు ఓడిపోయినచో బైబిల్ తీర్పు ప్రకారం ముసల్మానులందరు హతమార్చబడేవారు. పురుషులు, స్త్రీలు, పిల్లలు అందరు హతులయ్యేవారు. చరిత్ర తెల్పునదేమనగా, పురుషులను, స్త్రీలను, పిల్లలను అందరిని ఒకేసారి హతమార్చాలి అనే సంకల్పాని యూదులు కల్గి ఉన్నారు. ఒకవేళ వారికి ఏదేని మినహాయింపు ఇచ్చినచో ఇస్తస్నా అధ్యాయంలో పేర్కొనబడినట్లుగా దూరపు నగర ప్రజలతో వ్యవహరించమని తెల్పినట్లుగా వ్యవహరించేవారు. పురుష లందరిని హతమార్చి, మహిళలను, పిల్లలను, సామాగ్రిని దోచుకునేవారు. బనూ ఖురైజ తెగకు మిత్ర పక్షకులైన సఅద్ రజి, ఇస్లామీయ ధర్మశాస్త్రము ప్రకారం వారి ప్రాణాలకు రక్షణ కల్పించునట్టి ముహమ్మద్ రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం గారి తీర్పు అంగీకరించుటకు సుముఖముగా లేరని గ్రహించినందున ఇలాంటి సందర్భము కొరకు ఇస్తస్నా అధ్యాయంలో మూసా అ ఇచ్చిన తీర్పును ఎంచుకున్నారు. ఈ తీర్పుకు ముహమ్మద్ ముస్తఫా సల్లల్లాహు అలైహి వసల్లంను గాని, ముసల్మానులను గాని బాధ్యులము చేయలేము. ఈ తీర్పు వారి గ్రంథాలను అనుసరించి ఇవ్వడం జరిగింది. మూసాపై, తౌరాత్ వారిపై, ఇతర జాతులపై వేలాది సంవత్సరాలుగా ఇలాగే వ్యవహరిస్తున్న యూదులను ముహమ్మద్ రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం గారి దయా పిలిచినప్పుడు వారు తిరస్కరించారు. పైగా మేము ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం తీర్పును అంగీకరించుటకు సిద్ధముగా లేము, కేవలం హజ్రత్ సఅద్ రజి తీర్పును ఆమోదిస్తాము అని సమాధాన మిచ్చారు. కాని సఅద్ రజి మూసా (అ) బోధనలను అనుసరించి తీర్పునిచ్చినప్పుడు హజ్రత్ ముస్లేహ్ మౌవూద్ రజి ఇలా వ్రాసారు: నేటి క్రైస్తవ ప్రపంచం ముహమ్మద్ రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం దౌర్జన్యానికి ఒడిగట్టారు అని అరుస్తుంది. ఇతర సందర్భాలలో ముహమ్మద్ రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం దౌర్జన్యానికి ఎందుకు ఒడిగట్టలేదనే విషయాన్ని క్రైస్తవ రచయితలు ఎందుకు గమనించలేదు. ఇతర సందర్భాలలో ఎక్కడ కూడ దౌర్జన్యం కనిపించదు కదా!. కొన్ని వందల సందర్భాలలో ముహమ్మద్ రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం తన దయా కరుణలతో వారిని వదిలి వేయడం జరిగింది. అనేక సందర్భాలలో ముహమ్మద్ రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం వారిని క్షమించి వదిలి వేసేవారు. కేవలం ఒకే ఒక సందర్భములో శత్రువులు ముహమ్మద్ రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం తీర్పును అంగీకరించమని, ఫలానా వ్యక్తి తీర్పును అంగీకరిస్తామని పట్టుబట్టారు. ఆ వ్యక్తి ముందుగానే ముహమ్మద్ రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం నుండి కూడ తాను ఇచ్చే తీర్పును అంగీకరిస్తాను అనే వాగ్దానంను తీసుకున్నాడు. హుజూర్ (స) నుండి వాగ్దానం తీసుకున్న తరువాతనే వారు తీర్పునిచ్చారని చరిత్ర కూడ మనకు చెబుతుంది. వాస్తవానికి వారు తీర్పునివ్వలేదు. కేవలం మూసా (అ) గారి తీర్పునే చదివి వినిపించారు. పైగా యూదులు కూడ మూసా సమాజీకులుగానే చెప్పుకుంటున్నారు. కావున ఎవరైన దౌర్జన్యానికి పాల్పడినచో అది కేవలం యూదులే ముహమ్మద్ రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం తీర్పును అంగీకరించ బోమని ప్రకటించుకొని స్వయముగా తమ ప్రాణాలపై తామే దౌర్జన్యం చేసుకున్నారు. మరెవరైన వారిపై దౌర్జన్యం చేసినచో మూసా (అ) కూడ వారిపై దౌర్జన్యం చేశారు. వారు ముట్టడి చేయబడిన శత్రువుల కోసం దేవుని నుండి ఆదేశాలను పొంది ఇలాంటి తీర్పులను జారి చేయడం జరిగింది. ఒకవేళ ఇది దౌర్జన్యమైనచో క్రైస్తవ రచయితలు కేవలం మూసా(అ) ను దౌర్జన్యుడిగా చిత్రీకరించాలి, అదే విధముగా ఇలాంటి బోధనలు అవతరింపజేసిన మూసా (అ) దేవున్ని దౌర్జన్యుడిగా

R. Subbarao
MARKETING HEAD
GENESIS AQUA NATURELS
89855 87875, 99494 12352
genesisaquanaturels@gmail.com
#C Block, Flat No. 414,
Madhinagauda,
Hyderabad,
Telangana - 500 050.

J.K WOOD WORKS Mob.9393727201
Spl.Capboard & Interior 7989385296
#8-125/A, Chandanagar, Hyderabad
దువా ఆశించువారు: SK Meera sb, Jagadth giri gutta, Hyderabad, (Telangana)

చిత్రీకరించాలి.

అహ్‌జాబ్ యుద్ధం ముగిసిన తరువాత రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం “నేటి నుండి అన్యారాధులు మనపై దాడులు చేయరు. అలాంటి వారికి ఇస్లాం స్వయముగా సమాధానము ఇస్తుంది. మనపై దాడులు చేసిన జాతుల వారిని ఇక నుండి మనమే ఎదుర్కొందాము” అని తెల్పినారు. కావున అలాగే జరిగింది. వాస్తవానికి అహ్‌జాబ్ యుద్ధంలో అవిశ్వాసులకు అంత పెద్ద నష్టమేమి జరుగలేదు. కేవలం కొంత మంది మాత్రమే చనిపోయారు. మరల వారు, తరువాత సంవత్సరం యుద్ధానికి సిద్ధమై వచ్చే అవకాశాలు లేకపోలేదు. ఇరవై వేలకు బదులుగా నలభై వేలు లేదా యాభై వేల మంది అవిశ్వాసుల సైన్యం యుద్ధంలో పాల్గొనేది. ఇంకా ఎక్కువ సిద్ధము చేసుకున్నచో లక్ష, లక్ష యాభై వేల సైన్యాన్ని కూడ ఏర్పర్చుకునేవారు. కాని ఇరవై ఒక సంవత్సరాల సరాసరి ప్రయత్నాల తరువాత అవిశ్వాసుల దేవుడు ముహమ్మద్ రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం వెన్నంటే ఉన్నాడని, వారి విగ్రహాలు కల్పితమైనవని, ఈ ప్రపంచ సృష్టికర్త ఒక్కడే అని గ్రహించారు. చూడడానికి వారి శరీరాలు బాగానే ఉన్నప్పటికి వారి హృదయాలు మాత్రం ముక్కలు ముక్కలు అయినాయి. బాహ్యముగా చూసినచో అవిశ్వాసులు వారి విగ్రహాల ముందు మోకరిల్లు చున్నారు గాని, వాస్తవానికి వారి మనస్సులో లా ఇలాహా ఇల్లల్లాహ్ అనే నినాదం పెల్లుబీకుచుండెను. (దిబాచ తఫ్సీరుల్ ఖుర్‌ఆన్, అన్వారుల్ ఉలూమ్ సంపుటి 20, పుట 282-287)

హజ్రత్ అబూ సయీద్ ఖుద్రి రజి ఇలా ఉల్లేఖించారు: కొందరు హజ్రత్ సఅద్ బిన్ ముఆజ్ రజి తీర్పును అంగీకరిస్తామనే నిబంధనతో కోటలో నుండి బయటికి వచ్చారు. ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం హజ్రత్ సఅద్ రజిను పిలిపించగా, వారు ఒక గాడిదపై కూర్చొని వచ్చారు. అలా వారు రజి మస్జిద్ సమీపంనకు చేరుకోగా, దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం ఇలా అన్నారు: మీరు మీలోని ఉత్తముడికి స్వాగతం పలుకుటకు లేచి నిలబడండి. మీ నాయకుడిని ఆహ్వానించడం కొరకు లేచి నిలబడండి. మరల హుజూర్ (స) ఇలా అన్నారు: సఅద్ రజి వీరు నీ తీర్పుకోసం క్రిందికి వచ్చారు. అప్పుడు సఅద్ రజి ఇలా సమాధానమిచ్చారు. అయినచో నేను వారి విషయంలో తీర్పునిచ్చెదను. వారి సైనికులను హతమార్చండి, వారి భార్య పిల్లలను బంధించండి. అందుకు హుజూర్ (స) “నీవు దైవ ఆకాంక్ష మేరకు తీర్పునిచ్చావు లేదా నీవు ఒక రాజవైభవపు తీర్పు నిచ్చావు” అని సఅద్ రజిను కొనియాడారు. అనగా నీవు రాజ తీర్పునిచ్చావు. ఇది బుఖారికి చెందిన హదీస్. (సహీ బుఖారి, కితాబుల్ మనాకిబుల్ అన్సార్, బాబ్ మనాకిబ్ సఅద్ బిన్ ముఆజ్ హదీస్ 3804)

ఇందుకు సంబంధించిన కొన్ని వివరాలను హజ్రత్ మిర్జా బషీర్ అహ్మద్ గారు కూడ విపులీకరించి వ్రాసారు. అందులో నుండి కొన్నింటిని మీ ముందు ప్రస్తావించెదను. వారు బనూ ఖురైజాను గూర్చి ఇలా వ్రాసారు: చివరికి ఇంచుమించు ముప్పై రోజుల ముట్టడి తరువాత ఈ యూద దుర్మార్గులు తమ మిత్ర పక్షమైనను, వారి దుష్కార్యముల వలన వారి పట్ల ఎలాంటి కనికర హృదయం లేనటు వంటి ఒక వ్యక్తిని న్యాయబద్ధుడిగా అంగీకరిస్తూ కోటలో నుండి బయటికి వచ్చారు. వాస్తవానికి అతడు న్యాయబద్ధతకు, ధర్మబద్ధతకు ప్రతీకే అయినప్పటికి, వారి మనస్సులో సకల లోకాల కరుణమయుడికి ఉన్నటు వంటి దయాదాక్షణ్యాలు లేకుండెను. ఈ ఘటన పూర్వపరాలు ఇలా గలవు. ఔస్ తెగవారు బనూ ఖురైజా తెగ వారికి అనాధిగా మిత్రపక్షముగానే వ్యవహరిస్తూ వచ్చారు. ఆ కాలంలో ఔస్ తెగకు నాయకుడిగా సఅద్ బిన్ ముఆజ్ రజి కొనసాగుచుండెను. వారు అహ్‌జాబ్ యుద్ధంలో గాయపడి నందున మస్జిద్ ప్రాంగణంలో చికిత్స పొందుచున్నారు. ఆ పూరతన అనుబంధమును దృష్టియందు ఉంచుకొని బనూ ఖురైజా వారు మేము సఅద్ బిన్ ముఆజ్ రజిను న్యాయాధికారిగా అంగీకరిస్తున్నాము, మా విషయంలో వారు ఏ తీర్పునిచ్చినను మేము దానికి కట్టుబడి ఉంటాము అని తమ అభిప్రాయమును తెల్పినారు. ముందుగా తెల్పినట్లుగా యూదులలో కొందరు వారి జాతి తీసుకున్న నిర్ణయం సరైనది కాదని భావించసాగిరి. వారు తమను తాము దోషులుగా భావించుకొంటూ మనస్పూర్తిగా ఇస్లాం సత్యతను అంగీకరించసాగిరి. ఇలాంటి అభిప్రాయము గల వారిలో చారిత్రాత్మక ఆధారాల మేరకు ముగ్గురు వ్యక్తులు ఎంతో ఉత్సాహంతో ఇస్లాంను స్వీకరించి ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం సన్నిధికి చేరుకున్నారు. వారిలో మరొక వ్యక్తి ఇస్లాంను స్వీకరించకున్నను తన జాతి చేసిన ద్రోహానికి సిగ్గుపడుతూ అనగా బనూ ఖురైజా ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లంతో యుద్ధం చేయాలని నిశ్చయించు కున్నప్పుడు “నా జాతి ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లంకు తీరని ద్రోహాన్ని తలపెట్టింది, కావున ఈ ద్రోహంలో పాల్గొనను అని భావించి” అతడు మదీనాను వీడి ఇతర ప్రాంతాలకు వెళ్ళిపోయెను. కాని మిగిలిన జాతి వారు చివరి వరకు మొండివైఖరినే ప్రదర్శిస్తూ సఅద్ రజిను మధ్యవర్తిగా ప్రకటించాలని పట్టుబట్టినారు. ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం కూడ వారి అభ్యర్ధనను అంగీకరించారు. ముందుగా తెల్పినట్లుగా హుజూర్ (స) సఅద్ రజిను తీసుకరావడం కోసం కొందరు అన్సార్‌కు చెందిన అనుచరులను పంపించారు. సఅద్ రజి వస్తుండెను. మార్గ మధ్యలో ఔస్ తెగకు చెందిన కొందరు వ్యక్తులు ఖురైజా వారు మన మిత్రులు, వారి విషయంలో జాగ్రతగా వ్యవహరించుము. ఏ విధముగానైతే ఖజ్‌రజ్ వారు తమ మిత్రపక్షమైన బనూ ఖైనుఖా పట్ల సున్నితముగా వ్యవహరించారో నీవు కూడ ఖురైజా పట్ల సున్నితముగా వ్యవహరించుమని పదే పదే అభ్యర్ధనలు చేయడం ప్రారంభించారు, బలవంతపెట్ట సాగరు. సఅద్ బిన్ ముఆజ్ రజి ముందుగా మౌనంగా వారి అభ్యర్ధనలను ఆలకించెను. కాని వారి వైపు నుండి ఒత్తిడి పెరుగగా, అప్పుడు సఅద్ “ ఈ సమయంలో సఅద్ రజి న్యాయము, ధర్మము విషయంలో ఏ ఒక్కరి శాపనార్థలను కూడ లెక్కచేయడు” అని సమాధానమివ్వగా అందరు మౌనంగా ఉండి పోయారు.

మొత్తానికి హజ్రత్ సఅద్ రజి ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం సన్నిధికి చేరుకోగా, హుజూర్ (స) “ మీ నాయకుడికి స్వాగతం పలుకుటకు నిలబడండి, సవారి నుండి దిగుటలో వారికి సహాయపడండి” అని అనుచరులకు సూచించారు. సఅద్ రజి సవారి నుండి క్రిందికి దిగిన తరువాత ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం వైపు వచ్చారు. హజ్రత్ సఅద్ రజి ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం సమీపంనకు వచ్చెను. అప్పుడు హుజూర్ (స) సఅద్‌ను ఉద్దేశిస్తూ “ సఅద్ రజి బనూ ఖురైజా నిన్ను న్యాయనిర్ణేతగా అంగీకరించినది. కావున వారి విషయంలో నీవు ఏ తీర్పును ఇచ్చినను వారు అంగీకరించెదరు” అని తెలిపారు. అందుకు సఅద్ రజి తన తెగవారైన ఔస్ ప్రజల వైపు చూస్తూ, నేను బనూ ఖురైజా విషయంలో ఇచ్చునట్టి తీర్పును మీరుదేవుని సాక్షిగా అంగీకరించుటకు

ప్రొ॥ ముహమ్మద్ సలీమ్
9949356387
9949146660
Love for All Hatred for None
మస్రూర్ హొటల్
టీ, టిఫిన్, మీల్స్, చికెన్ బిర్యాని, ఫాస్టు ఫుడ్ లభించును.
నాయుడు పెట్రోల్ పంపు, ఖమ్మం రోడ్, వరంగల్, తెలంగాణ
అన్నికంపెనీల సెల్ రిచార్జ్‌లు చేయబడును.

**ఇమామ్ వాఖ్యములు**

మీకు ఇహలోక పరలోక సాఫల్యము కలగాలని, ప్రజల హృదయాలను జయించాలని మీరు ఆశించుచున్నచో పవిత్రతను ఆచరించుము. తమను తాము చక్కదిద్దుకొని ఇతరులకు ఆదర్శముగా నిలువగలరు. అప్పుడు మీరు సఫలమగుదురు.” (ఖుత్బా జుమా 1 జనవరి 2016)

దుఆ ఆశించువారు: *Darga sb, jamat AhmadiyyaVizag (A.P)*

సిద్ధముగా ఉన్నారని ప్రమాణం చేస్తున్నారా?. అని అడుగగా, మేము ప్రమాణం చేస్తున్నాము అని వారు సమాధానమిచ్చారు. ముందుగానే ప్రస్తావించడం జరిగింది. హజ్రత్ ఖలీఫతుల్ మసీహుస్సాని రజి తెల్పిన వివరణలో కూడ ఈ విషయం గలదు. ఆ తరువాత ఆс హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం కూర్చున్నటువంటి ప్రదేశం వైపు సైగ చేస్తూ అక్కడ కూర్చున్నటు వంటి ఆ మహానుభావుడు కూడ నేను చేసిన తీర్మాణాన్ని అంగీకరించేదనని ప్రమాణం చేస్తున్నారా? అని అడిగెను. అందుకు ఆс హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం అవును అని సమాధానమిచ్చారు.

ఈ ప్రమాణాలు అంగీకారాల కార్యక్రమం పూర్తికాగానే సఅద్ రజి తమ తీర్పును వినిపించారు. అనగా బనూ ఖురైజాకు చెందిన సైనికులను హతమార్చవలెను. వారి మహిళలను , పిల్లలను బంధించాలి. వారి సంపదను ముసల్మానులలో పంచిపెట్టాలి. ఆс హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం వారి తీర్పును వినగానే ఊహించని విధముగా " నీ ఈ తీర్పు దేవుని ఆకాంక్ష మేరకు గలదు. దీనిని ఎవరు కూడ దాటవెయ్యలేరు" అని తెల్పినారు. ఈ పదాల ద్వారా హుజూర్ (స) తెలుపదలచిన ఉద్దేశమేమనగా బనూ ఖురైజా విషయంలో ఇచ్చిన తీర్పు ప్రత్యేకముగా దేవుని ఆజ్ఞ మేరకే ఇవ్వబడిందని ఎంతో స్పష్టముగా అర్థమవుతుంది. అందుకే హుజూర్ (స) దయాదృక్పథం కూడ ఆ తీర్పును అడ్డుకోలేక పోతుంది. ఇది వాస్తవమే. ఎందుకనగా బనూ ఖురైజా వారు అబూ లుబాబను సలహా కొరకు పిలుచుకోవడం, ఆపై అబూ లుబాబ నోటి నుండి నిరాధారమైన వాక్కు వెలువడడం, ఆపై బనూ ఖురైజా వారు స్వయముగా ఆс హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం ఆదేశాన్ని పాటించమని తిరస్కరించడం, అంతకు మంచి ఔస్ తెగకు చెందిన వారు తమ మిత్ర పక్షకులని భావించడం, తమ విషయంలో వారు మినహాయింపు ఇస్తారని ఎదరుచూడడం, ఔస్ తెగ నాయకుడైన సఅద్ బిన్ ముఆజ్ రజిను న్యాయనిర్ణేత ఎన్నుకోవడం, ఆ తరువాత మార్గ మధ్యలో సఅద్ బిన్ ముఆజ్ రజి పక్షపాత దోరణిని మనస్సులో నుండి పూర్తిగా దూరం చేసుకొని న్యాయబద్ధతను పాటించాలని సంకల్పించుకోవడం, చివరికి సఅద్ రజి తీర్పు నిచ్చుటకు ముందు ఆс హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లంతో ప్రమాణం చేయించుకోవడం ఆ తరువాత తీర్పు ప్రకారం ఆచరించడం. ఇవన్ని అనుకోకుండా జరిగినవి కావు. నిశ్చయముగా ఈ కార్యక్రమము వెనుక దేవుని ఆకాంక్ష పని చేసింది. కావున ఈ తీర్పు దేవునిదే తప్ప సఅద్ రజి మాత్రం కాజాలదు.

హజ్రత్ మిర్జా బషీర్ అహ్మద్ రజి గారు మరల ఇలా వ్రాసారు: బనూ ఖురైజా వారు చేసిన ద్రోహానికి, ప్రమాణ భంగానికి, తిరుగుబాటుకు, విపత్తు సృష్టించి నందుకు, హత్యలు, రక్తపాతం ప్రవహింప జేసినందుకు, యుద్ధానికి ఆరాటపడువారిని ప్రపంచంలో నుండి అంతం చేయాలని బహుశా దేవుని న్యాయ స్థానంలో తీర్పు వెలువడి ఉండవచ్చును. ఎందుకనగా ఈ యుద్ధం చేయాలని ముందే ఆс హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లంకు అంతర్గముగా ప్రోత్సహింపబడడం వంటి వాటిని చూసినచో ఇది ఖచ్చితముగా దైవ నిర్ణయమనే అర్థమవుతుంది. కాని ఈ తీర్పు తన ప్రవక్త ద్వారా వెలువడడం దేవుని ఇష్టం లేనందునే అనేక రకాల కారణాలతో ఆс హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లంను పూర్తిగా ఈ వ్యవహారము నుండి ప్రక్కకు తప్పించి, సఅద్ బిన్ ముఆజ్ రజి ద్వారా తీర్పు నిప్పించాడు. పైగా ఆ తీర్పులో ఆс హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లంకు ఎలాంటి జోక్యం లేకుండా చేశాడు. ఎందుకనగా హుజూర్ (స) ముందే ఆ తీర్పుకు కట్టుబడి ఉంటానని ప్రమాణం చేయడం జరిగింది. ఈ తీర్పు ప్రభావం హుజూర్ (స) గారి వ్యక్తిత్వం పై గాకుండా ముసల్మానులందరిపై పడుతుంది. అందుకే ఆ తీర్పులో ఎలాంటి క్షమాగుణం, దయాగుణం లేకున్నను దానిని మార్చివేసే హక్కును హుజూర్ (స) కోల్పోయిరి. ఇదంతయు దేవుని ఆకాంక్ష మేరకు కొనసాగుతున్నందున హుజూర్ (స) నోటిలో నుండి ఊహించని విధముగా ఖద్ హకమ్త బిహుక్మే లిల్లాహ్ అనగా ఓ సఅద్! నీ తీర్పు దేవుని అభిష్టాను సారమే అని, దానిని మార్చివేయు శక్తి ఎవరికి లేదని అర్థమవుతుందని పలికారు.

ఈ పదాలు పలికి హుజూర్ (స) మౌనంగా అక్కడి నుండి లేచి నగరం వైపు బయలుదేరినారు. ఆ సమయంలో హుజూర్ (స) హృదయంలో ఒక జాతి ఏదో ఒక రోజున విశ్వసిస్తుందని హుజూర్ (స) మనస్సులో గట్టి నమ్మకం ఉండేది. కాని ఆ జాతి దాని దుష్కార్యముల వలన విశ్వాసం నుండి దూరముండడమే గాకుండా దేవుని కోపాగ్నికి గురైనది. బహుశా ఈ సందర్భములోనే ఎంతో విచారకరమైన ఈ పదాలు ఉచ్చరించి ఉండ వచ్చును. ఒకవేళ యూదులలో నుండి ప్రభావశీలురైన పది మంది నన్ను విశ్వసించిన కూడ ఈ జాతి మొత్తం నన్ను విశ్వసిస్తుందని, దేవుని శిక్ష నుండి రక్షించ బడుతుందని నేను దేవుని పట్ల నమ్మకాన్ని కల్గి ఉండేవాడిని. మొత్తానికి అక్కడి నుండి లేచి వెళ్ళిపోవుచున్నప్పుడు బనూ ఖురైజా పురుషులను, స్త్రీలను, పిల్లలను వేరు వేరు చేయండి అని ఆదేశించారు. ఆదేశాను సారం ఇరు వర్గాలను వేరు వేరుగా మదీనాకు తీసుకొని రావడం జరిగింది. నగరంలోని రెండు వేరు వేరు ఇళ్ళలో వారిని ఉంచడం జరిగింది. ఆс హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం ఆదేశం మేరకు అనుచరులు స్వయముగా ఆకలి దప్పికలతో ఉంటూ బనూ ఖురైజా వారి కోసం గంపల కొద్ది పండ్లు ఫలాలు తీసుక వచ్చారు. రాత్రియంతయు యూదులు పండ్లు ఫలాలు తినడంతోనే గడిపారు. మరుసటి రోజు ఉదయం సఅద్ బిన్ ముఆజ్ తీర్పును అమలు జరుపవలసి యుండెను. ఆс హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం సమర్థులైన కొందరిని ఆ బాధ్యతలను నెరవేర్చుటకు నియమించారు. ఆపై స్వయముగా హుజూర్ (స) కూడ తీర్మాణంను అమలు చేయు ప్రదేశంలోనే కూర్చొని ఉన్నారు. అక్కడ కూర్చోవడం ద్వారా తీర్పు అమలు చేయబడు తున్నప్పుడు ఏదేని సమస్య తలెత్తినచో, ఆс హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లంగారి మార్గదర్శకం అవసరమున్నచో వెంటనే మార్గదర్శనం పొందుటకు సులువుగా కూడ ఉండును. ఏదోషి పట్ల అయినా ఎవరికైన కనికరం కల్గి మన్నించమని విన్నవించుకున్నచో అతని క్షమించు వేయడంలో కూడ సులువుగా ఉండును. ఎందుకనగా సఅద్ రజి తీర్పు న్యాయస్థాన రూపంలో హుజూర్ (స) ముందు ప్రవేశ పెట్టబడదు. కారణం ఒక చక్రవర్తిగా, సామ్రాజ్యవాదానికి నాయకునిగా కొనసాగుచున్నందున హుజూర్ (స) ముందు ఎవరైన క్షమాభిక్షను యాచించినచో అట్టి యాచనను తప్పకుండా అంగీకరించవచ్చును. మొత్తానికి దోషులను ఒక్కొక్కరిగా తీసుకవచ్చి హతమార్చమని కూడ హుజూర్ (స) ఆదేశించారు. అనగా ఒకరిని హతమార్చుతున్నప్పుడు మరొకరు సమీపంలో ఉండకూడదు. కావున ఒక్కొక్క దోషిని వేరు వేరుగా తీసుకవచ్చి సఅద్ బిన్ ముఆజ్ రజి తీర్పు మేరకు వారిని హతమార్చడం

**ఇమామ్ వాఖ్యములు**

**"ముస్లిములు పవిత్ర ఖుర్ఆన్‌ను సంపూర్ణముగా ఆచరించనంత వరకు వారెలాంటి అభివృద్ధి సా ధించరు"**
**(మల్ఫూజాత్ సంపుటి 4 పుట 379)**

దుఆ ఆశించువారు: *Mahmood Ahmad Babu sb, Ameer Zila, Mahaboob Nagar, (Telangana)*

**ఇమామ్ వాఖ్యములు**

**"ఇస్లాం నిజమైన విజ్ఞానమును ప్రసా దించును. తద్వారా మానవుని నేర జీవితము మృతి చెందును"**
**(మల్ఫూజాత్ సంపుటి 4 పుట 344)**

దుఆ ఆశించువారు: *Muhammad Nazeer Ahmad sb, Ameer Zila warangal, (Telangana)*

జరిగింది.

బనూ ఖురైజాకు విధించిన శిక్ష విషయంలో ముస్లిమేతర రచయితలు ఎంతో దారుణమైన రీతిలో ఆం హజ్రత్ సల్లల్లాహుఅలైహి వసల్లంపై దాడులు చేస్తుంటారు. లేదా దాడి చేశారు. సుమారు 400 మంది యూదలకు మరణ శిక్ష అమలు పర్చినందున నవూజ్‌బిల్లాహ్ హుజూర్ (స)ను దౌర్జన్యుడిగా, క్రూరుడిగా చిత్రీకరించడం జరుగుతుంది. కాని మన జమాఅత్‌కు చెందిన పరిశోధకుడు మరణ శిక్ష విధించబడిన వారి సంఖ్య 16 నుండి 17 మంది అని నిర్ధారించడం జరిగింది. నేటికి ఇది పరిశోధించ దగిన అంశం. ఈ అంశంపై పరిశోధన చేయవచ్చును. కొందరు 100 మంది అని, మరి కొందరు 400 మంది అని, మరి కొందరు ఇంకా ఎక్కువ మంది అని, కొందరు 1000 మంది అని, మరి కొందరు 900 మంది అని వ్రాసారు. ఒక ఖచ్చితమైన సంఖ్య పేర్కొన బడలేదు. కావున పరిశోధన చేయవచ్చును. ఒకవేళ 400ల మంది అయినప్పటికి ఇది కేవలం మతపరమై విద్వేషము వలనే ఆరోపణలు చేస్తున్నారని భావించాలి. పాశ్చాత్య అభివృద్ధి చెందిన దేశీయులలో కూడ ఇస్లాం మరియు ఇస్లాం స్థాపకులైన హజ్రత్ ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం పట్ల ఈ విద్వేషము కల్గియున్నారు. ఇలాంటి ఆరోపణలే చేస్తుంటారు. హజ్రత్ మిర్జా బషీర్ అహ్మద్ రజి గారు మరల ఇలా వ్రాసారు: ఈ ఆరోపణకు సమాధానముగా ఇక్కడ గుర్తుంచుకోవలసి మొదటి విషయ మేమనగా, బనూ ఖురైజా పట్ల చేయబడిన తీర్మాణం దేనినైతే వీరు దౌర్జన్య పూరిత తీర్మాణమని భావిస్తున్నారో ఆ తీర్పును సఅద్ బిన్ ముఆజ్ రజి ఇచ్చారు. అంతేగాని ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం ఏ మాత్రం కాదు. కావున ఆ తీర్పు హుజూర్ (స) ఇవ్వనప్పుడు హుజూర్ (స)పై ఆరోపణలు చేయడం సరికాదు. రెండవ విషయమేమనగా, ఇవ్వబడిన తీర్పు అక్కడ నెలకొన్న పరిస్థితుల దృష్ట్యా ఏ మాత్రం తప్పుడు తీర్పు కాదు. దౌర్జన్యపరమైన తీర్పు అంతకన్నకాదు. మూడవది, సఅద్ రజి తీర్పును ఇచ్చుటకు ముందు ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లంతో తీసుకున్న ప్రమాణం మేరకు హుజూర్ (స) కూడ ఆ తీర్పుకు కట్టుబడి ఉండాల్సి వచ్చింది. నాలుగవ విషయం, స్వయముగా దోషులే తీర్పును అంగీకరించారు. అట్టి తీర్పుపై ఎలాంటి అభ్యంతరంను వ్యక్తపర్చలేదు. ఆ తీర్పును తమ కోసం దైవ విధితముగా భావించారు. కావున అట్టి పరిస్థితులలో హుజూర్ (స) అనవసరముగా జోక్యం చేసుకోవడం సమంజసం కాదు. సఅద్ రజి తీర్మాణం చేసిన తరువాత ఆ తీర్పుతో ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లంకు ఉన్నటు వంటి సంబంధం ఏమిటనగా, హుజూర్(స) తమ అధికారిక వ్యవస్థ ద్వారా ఆ తీర్పును ఎంతో జాగ్రతగా అమలు పర్చాలి. కావున హుజూర్ (స) ఆ తీర్పును ఎంతో కట్టుదిట్టముగా కరుణాదయా దృక్పథంతో అమలు పర్చిన విషయాన్ని ముందే తెలుపడం జరిగింది. అనగా ఈ దోషులు శిక్షించ బడుటకు ముందు రోజు వరకు వారికి అన్ని రకాల నివాస, భోజన, ఇతర సౌకర్యాలన్ని కల్పించడం జరిగింది. ఆ తరువాత సఅద్ రజి తీర్పు అమలు చేయు రోజున కూడ దోషులు కొద్ది మేరకే ఇబ్బంది పడునట్లు జాగ్రతలు తీసుకున్నారు. ముందుగా దోషుల మనోభావాలను దృష్టియందుంచు కొని ఒక దోషిని శిక్షిస్తున్నప్పుడు మరోక దోషి అక్కడ ఉండకూడదు. చరిత్ర పుటలలో ఇలా పేర్కొనబడింది. ఎవరినైతే శిక్షించుటకు మరణశాలకు తీసుక వచ్చేవారో వారు అక్కడికి చేరుకునే అంత వరకు వారిని ఎక్కడికి తీసుకవెళ్ళుచున్న విషయం వారికే తెలిసేది కాదు. ఇదియే కాకుండా ఏ దోషి విషయంలోనైన ఎవరైన క్షమాభిక్ష యాచించినచో వెంటనే క్షమించే వారు. కేవలం వారిని ప్రాణాలతో విడిచి పెట్టడమే కాకుండా వారి భార్య పిల్లలను, వారి ధనమును కూడ వారికి తిరిగి ఇచ్చివేయాలని ఆదేశించే వారు. అలా వారి సంపదను కూడ వారికి అప్పగించేవారు. ఒక దోషి పట్ల ఇంతకన్న ఎక్కువ దయాదాక్షణాలను ఎవరు చూపగలరు?. కావున బనూ ఖురైజా విషయంలో ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లంపై ఆరోపణలు చేయడం ఏ విధముగాను సమంజసం కాదు. ఒక విధముగా చెప్పదలచినచో ఈ ఘటన హుజూర్ సల్లల్లాహు అలైహి వసల్లం గారి ఉత్తమ లక్షణాలు, క్రమబద్ధమైన వ్యవస్థ, వారి స్వభావంలో ఉన్నటు వంటి కరుణా, క్షమాగుణాల ఒక ఉత్తమ నిదర్శనం.

సఅద్ రజి తీర్పు తీర్పు దృష్ట్యా కఠినమైనదై ఉండవచ్చును. మానవ స్వభావం ఆ తీర్పుపై బాధ పడవచ్చును. కాని ఇక్కడ ఎదురయ్యే ప్రశ్న ఏమిటనగా, ఈ తీర్పు కూకుండా మరేదైన ప్రత్యాన్మయ తీర్పు అందుబాటులో ఉన్నదా?. బనూ ఖురైజా విషయంలో సఅద్ రజి ఇచ్చిన తీర్పు స్వాభావికముగా కఠినముగా ఉన్నప్పటికి అప్పటి పరిస్థితులకు ఆ తీర్పుయే సరైనది. అక్కడ ఏర్పడిన పరిస్థితులలో తప్పని సరిగా ఆ తీర్పునివ్వడం జరిగింది. ఇంతకు మించి మరే మార్గం లేకుండెను. ఈ కారణం చేతనే మార్గోలేస్ అను రచయిత ఇస్లాం మిత్రుడు కానప్పటికి సఅద్ రజి తీర్పు పరిస్థితులకు అనుగుణముగానే ఉన్నది. ఆ తీర్పు కాకుండా మరే తీర్పు ఆ సమయంలో సరికాదు అని ఏకీభవించడం జరిగింది. వారు ఇట్లు వ్రాసారు: అహ్‌జాబ్ యుద్ధం ముహమ్మద్ గారు సల్లల్లాహు అలైహి వసల్లం తెల్పినట్లుగా వారి వాగ్దానం మేరకు కేవలం దేవుని అభీష్టం మేరకే జరిగింది. బనూ నజీర్ తెగవారు రెచ్చగొట్టడం వలనే లేదా వారి ప్రయత్నాల వలనే ఆ యుద్ధం చేయవలసి వచ్చింది. బనూ నజీర్‌ను హజ్రత్ ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం గారు కేవలం మదీనా నుండి బహిష్కరించుటకే సుముఖతను చూపారు. ఇక్కడ తలెత్తు ప్రశ్న ఏమిటనగా, ఇప్పుడు కూడ బనూ ఖురైజా వారిని మదీనా నుండి బహిష్కరించి ఇస్లాంకు వ్యతిరేకించు వారిని, శత్రువులను రెచ్చగొట్టువారి సంఖ్యను వారి బలాన్ని పెంచుకొనుటకు అవకాశాన్ని కల్పించాలా?. రెండవ విషయము ఏమిటనగా, బహ్యముగా దంఢయాత్ర చేయువారికి సహకరించినటు వంటి జాతిని మదీనాలో నిలుపుకోవడం శ్రేష్టం కాదు. వారిని బహిష్కరించడం రక్షణకే ప్రమాదం. వారిని మదీనాలో నిలుపుకోవడం ఇంకా భయంకరమైన పరిణామాలకు దారి తీస్తుంది. కావున వారికి మరణశిక్ష విధించడం కన్న మరెలాంటి ప్రత్యాన్మయ శిక్ష వారికి లేకుండెను.

మగోలేస్ ఈ విధముగా వ్రాసాడు. కావున సఅద్ రజి తీర్పు చట్ట బద్ధముగా, న్యాయబద్ధముగా, నిబంధనలకూ పూర్తి అనుకూలముగా ఉన్నటువంటి తీర్పు. ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం ముందే ప్రమాణం చేసినందున వారు ఈ విషయంలో ఏ మాత్రం కనికరం చూపించడానికి వీలు లేకుండెను. ఎవరైతే క్షమించమని వేడుకున్నారో వారి విషయంలో కనికరం చూపించడం జరిగింది. అంతేగాని సాధారణముగా అందరి విషయంలో కనికరం చూపలేరు. యూదులు హుజూర్ (స)ను న్యాయమూర్తిగా స్వీకరించుటకు నిరాకరించి నందున సిగ్గుతో తలలు దించుకున్నారు. అందుకే వారిలో అధికులు క్షమించమని అడుగలేక పోయారు. ఒకరు ఇద్దరు మాత్రమే అప్పీలు చేసుకోగా, హుజూర్ (స) వారి అప్పీలును స్వీకరించెను. స్వయముగా దోషులే క్షమాభిక్ష యాచించనంత వరకు వారిపై ఎలాంటి కనికరం చూపడం సరికాదు. ఎందుకనగా వారు ద్రోహులు. వారు చేసిన తప్పులకు కనీసం తప్పు చేశామనే ఆలోచన కూడ వారిలో కలగకుండా, వారిని క్షమించి వేసినచో రాజకీయ పరంగా తరువాత భయంకరమైన పరిస్థితులు ఏర్పడవచ్చును.

ఇక్కడ గుర్తుంచుకోవలసిన మరొక విషయం ఏమనగా, ఆరాంభ కాలంలో ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం మరియు యూదుల మధ్య జరిగినటు వంటి ఒప్పందంలో ఉన్నటు వంటి ఒక నిబంధన ఇలా గలదు. యూదుల నుండి ఏదేని సమస్య తలెత్తినచో వారి సమస్యను వారి ధార్మిక గ్రంథాల మేరకే పరిష్కరించడం జరుగుతుంది. అనగా యూదులు ధర్మశాస్త్రాల మేరకు. కావున చరిత్ర ద్వారా తెలియునదేమనగా, ఈ ఒప్పందం ప్రకారమే ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం యూదుల

సమస్యలను మూసా (అ)) ధర్మశాస్త్రము ప్రకారం పరిష్కరించేవారు. ఇక మనం తౌరాత్‌ను చూసినచో బనూ ఖురైజా చేసినటు వంటి ద్రోహానికి సఅద్ రజి చేసిన తీర్పుకు అనుగుణముగానే అందులో లిఖించబడి యున్నది. (సీరత్ ఖాతమున్నబీయ్యీన్ పుట 599-611)

మొత్తానికి బనూ ఖురైజా విషయంలో హజ్రత్ సఅద్ బిన్ ముఆజ్ కు ఎంత వరకు సంబంధము ఉండెనో అంతవరకే ఇక్కడ మాట్లాడుకోవడం సమంజసం. హజ్రత్ సఅద్ బిన్ ముఆజ్ రజి గారి గురించి మరి కొంత భాగం మిగిలి యున్నది. ఇన్షా అల్లాహ్ తరువాత ప్రస్తావించెదను.

ఇప్పుడు నేను కొన్ని రోజుల క్రితం మృతి చెందిన కొందరు మృతుల ప్రస్తావన చేయుదును. ఇన్షా అల్లాహ్ జుమా నమాజ్ తరువాత పరోక్ష జనాజా నమాజ్ కూడ చదువించెదను.

మొదటి జనాజ గౌ॥ హాజియ రఖియా ఖాలిద్ గారిది. వీరు ఘానాకు సదర్ లజ్నా ఇమాఅల్లాహ్‌గా సేవలందిస్తున్నారు. వీరు జూన్ 30వ తేదిన 65 సంవత్సరాల వయస్సులో మృతి చెందారు. ఇన్నా లిల్లాహి వ ఇన్నా ఇలైహి రాజివూన్. వీరు యుట్రీన్ క్యాన్సర్‌కు గురైనారు. కొంత వరకు వీరికి స్వస్థత కూడ లభించినది. అల్లాహ్ తాలా వారికి ఆరోగ్యాన్ని ప్రసాదించాడు. కాని ఈ సంవత్సరం మే నెలలో మరల రెండవ సారి వారి శరీరం క్షీణించడం మొదలు పెట్టింది. ఒక్కసారిగా రెండవసారి దాఢి జరిగింది. కొన్ని రోజులు ఆసుపత్రిలో ఉన్న తరువాత జూన్ 30న వీరు మృతి చెందారు. హాజియా రుఖియా ఖాలిద్ గారు ఘానాలోని ఉత్తర ప్రాంతమైన వా నగరంలో ఏప్రిలు 1955లో ఒక అహ్మదియ్య కుటుంబంలో జన్మించారు. వారి తండ్రి దివంగతులైన అల్ హాజ్ ఖాలిద్ స్వాలిహ్ గారు వా అనే నగరానికి సమీపంలో ఉన్నటు వంటి ఒక గ్రామములో ఇమాంగా పని చేసేవారు. ఆ గ్రామానికి చెందిన వారిలో అనేకులు విగ్రహారాధకులు. వారు విగ్రహారాధకులలో ప్రచారం చేసి అక్కడ అహ్మదియ్యత్‌ను స్థాపించారు. హాజియా రుఖియా గారి బాల్యం వా నగరంలోనే గడిచింది. వీరు ఒక అర్థవంతమైన, పద్ధతులు తెలిసిన, విధానాలను అనుసరించు మహిళ. వృత్తి పరంగా వీరు ఒక ఉపాధ్యాయురాలు. తమ వృత్తిలో వీరు తమ ప్రాంతము వారికి మరియు ఇతర జమాఅత్ సభ్యుల కొరకు ఒక ఉదాహరణగా నిలిచారు. ఉద్యోగ విరమణ తరువాత బుస్తాన్ అహ్మద్‌లో అహ్మదియ్య ఇంటర్నేష్నల్ స్కూల్‌లో హెడ్ మినిస్టర్‌గా పని చేశారు. పిల్లల విద్యా మరియు శిక్షణ విషయాలలో చాలా నేర్పు గలవారు. అనేక మంది విద్యార్థినుల విద్యా ఖర్చులను కూడ వీరే భరించేవారు. ఎంతో మంది పిల్లలను తమ ఇంట్లోనే పెంచుకుంటూ ఎలాంటి ఫీజులు తీసుకోకుండా వారిని చదువించేవారు. 2017లో వీరిని నేను సదర్ లజ్నా ఇమా అల్లాహ్ గా నియమించాను. వీరు ఎంతో విశిష్టతతో అధ్యక్షురాలుగా ఉన్నంత కాలం, అనారోగ్యంతో ఉంటూ కూడ తమ బాధ్యతలను నిర్వర్తించారు. వీరు మరణం వరకు సదర్ లజ్నా ఇమా అల్లాహ్ ఘానా గానే కొనసాగారు. అనేక కార్యక్రమాలను నిర్వహించేవారు. ప్రస్తుతం కోవిడ్ కాలంలో కూడ నిబంధనలు ఉన్నప్పటికి వారు ఇంటర్నెట్ ద్వారా శిక్షణ కార్యక్రమాలను చేపట్టారు. అలా మహిళలకు శిక్షణనిచ్చారు. క్రమం తప్పకుండా నమాజ్‌లను సల్పేవారు. ఎంతో ఇష్టముగా సత్కార్యములను చేసేవారు. తహజ్జుద్ నమాజ్ సల్పేవారు. క్రమం తప్పకుండా చందాలు చెల్లించేవారు. ఈ దివంగతురాలు వసియ్యత్ కూడ చేశారు. ఖిలాఫత్‌తో వారికి మంచి అనుబంధం ఉండేది. వారికి ఇద్దరు కుమారులు, ఒక కుమార్తె. నలుగురు మనుమలు, మనుమరాల్లు గలరు. అల్లాహ్ తాలా వారిని క్షమించుగాకా!, వారిని కరుణించుగాకా!, వారి స్థాయిని పెంచుగాకా!. వారి సంతానానికి వారి సత్కార్యములను కొనసాగించు భాగ్యమును కల్పించుగాకా!.

నేడు ప్రస్తావించబడుచున్న రెండవ జనాజ గౌ॥ సఫియా భేగం గారిది. వీరు దివంగతులైన గౌ॥ షేక్ ముబారక్ అహ్మద్ పూర్వపు ముబల్లిఘ్ సిల్‌సిలా ఆఫ్రికా, ఇంగ్లాండ్, అమెరికా గారి భార్య. వీరు జూన్ 27వ తేదిన 93 సంవత్సరాల వయస్సులో మృతి చెందారు. ఇన్నా లిల్లాహి వ ఇన్నా ఇలైహి రాజివూన్. వీరు హజ్రత్ ఖాజి అబ్దుస్సలాము భట్టి మరియు ముబారకా భేగం గార్లకు అక్టోబర్ 1926లో జన్మించారు. వీరు హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం గారి అనుచరులైన హజ్రత్ ఖాజి అబ్దుర్రహీమ్ రజి గారి కుమారుడి కుమార్తే కాగా, హజ్రత్ ఖాజి జియా ఉద్దీన్ రజి గారి ముని మనవరాలు. అనేక విశిష్టతలు కల్గిన వారు. దుఆలు చేయునట్టి స్వభావం గలవారు. ఖిలాఫత్ పట్ల వారికి ఎంతో ప్రేమాభిమానాలు ఉండేవి. ఇలా చాలా తక్కువ మందికే ఉంటాయి. వీరు తమ సంతానంలోనే గాకుండా వారి సంతానపు సంతానంలో కూడ ఈ అనుబంధాన్ని పుట్టించారు. ఫలితముగా వారు కూడ ఈ అనుబంధాన్ని కొనసాగించారు. దివంగతురాలు వసియ్యత్ చేశారు. షేక్ ముబారక్ అహ్మద్ గారితో వీరికి రెండవ వివాహం జరిగింది. ముబారక్ అహ్మద్ గారి ద్వారా వీరికి ఒక కుమార్తే జన్మించారు. మొదటి భర్తతో కూడ వీరికి సంతానం గలదు. వీరి మొదటి భర్త పేరు నసీర్ అహ్మద్ భట్టి. మొత్తానికి షేక్ ముబారక్ అహ్మద్ గారు అనేక దేశాలలో చాలా కాలం వరకు సేవలందించారు. వారు కూడ ఎంతో విధేయతతో సేవలందించారు. వీరి గుర్తుగా వీరి కుమార్తేతో పాటు షేక్ ముబారక్ అహ్మద్ గారి మొదటి భార్య ద్వారా జన్మించిన ఇద్దరు కుమార్తేలు ముగ్గురు కుమారులు గలరు. వీరి ఒక కుమారుడు ఫహీం అహ్మద్ భట్టి గారు ఇక్కడి ప్రైవేట్ సెక్రటరి కార్యాలయంలో స్వచ్ఛంధముగా సేవలందిస్తున్నారు. వీరి ఒక మనుమడు సుబూర్ భట్టి గారు మురబ్బి సిల్‌సిలాగా సేవలందిస్తున్నారు. ప్రస్తుతం వకాలతే తబ్షీర్ యు.కేలో సేవలందిస్తున్నారు. మరొక మనుమడు అహ్మద్ ఫవాద్ భట్టి కూడ వఖ్ఫే జిందగిగా అహ్మదియ్య కాలేజ్ కానోలో సేవలందిస్తున్నారు. మరొక మనుమడు ఖలీఖ్ భట్టి గారు విద్యాభ్యాసంను పూర్తి చేసుకొని ప్రస్తుతం రివ్యూవూ ఆఫ్ రిలిజియన్స్‌లో సేవలందిస్తున్నారు. వీరి మరొక మనుమడు నబీల్ భట్టి గారు రెండు సంవత్సరాలకు పూర్వం చాలా అనారోగ్యానికి గురైనారు. సుమారుగా మరణం వరకు వెళ్ళారు. వీరి కోసం వారు చాలా దుఆలు చేశారు. వారి దుఆల ఫలితముగా ఆ బాలుడికి అల్లాహ్ తాలా స్వస్థతను చేకూర్చాడు. అయినా కూడ నేటికి నబీల్ గారికి ఆ అనారోగ్యం వలన చిన్న చిన్న ఆరోగ్య సమస్యలు గలవు. అల్లాహ్ తాలా వారికి సంపూర్ణ స్వస్థతను చేకూర్చుగాకా!. సఫియా భేగం గారు వారి కోసం చేసిన దుఆలు కూడ వారికై ఆమోదం పొందుగాకా!. వీరు కూడ వఖ్ఫ్‌లో భాగస్వాములే. అల్లాహ్ తాలా వీరిని కూడ జమాఅత్ కొరకు ప్రయోజకుడిని చేయును గాకా!. వారి సంతానాన్ని కూడ ధార్మిక సేవకులుగా తీర్చిదిద్దును గాకా!.

వారి కుమార్తే ఫరీదా షేక్ గారు ఇలా తెల్పినారు: మా తల్లి గారు హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం గారిని చాలా అభిమానించేవారు. ఎల్లప్పుడు వారి చిత్ర పటం వైపు చూపిస్తూ వారి వలనే మనకు అన్ని లభించాయి అని, శుభములన్ని వారి వలనే లభించాయని పదే పదే తెలిపేవారు. మరల అదే విధముగా ఆఫ్రికన్, అమెరికన్ సోదరీమణులతో కూడ ఒక ప్రత్యేక అనుబంధము ఉండేది. వారి పట్ల చాలా శ్రద్ధ చూపించేవారు. వారిలో అనేకులు వారి వద్దకు నిర్మొహమాటంగా పదే పదే వస్తూ పోతూ ఉండేవారు. వంట గదిలో నిలబడి స్వంత కుంటుబీకుల వలే సంభాషించుకునేవారు.

అదే విధముగా వారి పెద్ద కుమార్తే నయీమా షబ్బీర్ గారు ఇలా వ్రాసారు: చాలా ప్రేమాభిమానం గలవారు. ఎంతో సహనం గలవారు. తమ ప్రాణాలను అడ్డుపెట్టేవారు. ఇతరుల పట్ల చాలా శ్రద్ధను చూపేవారు. ఖిలాఫత్ అభిమానం మా హృదయంలో కల్పించారు. క్రమం తప్పకుండా లేఖలు వ్రాసేవారు. తమ పిల్లల హక్కుల కొరకు హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం గారి దుఆలు చేసేవారు. పేదవారు మరియు అనాథల పట్ల చాలా శ్రద్ధ చూపించేవారు. చందాలు, ధాన ధర్మాలు క్రమం తప్పకుండా చేసేవారు. హజ్రత్ ఖలీఫతుల్ మసీహుస్సాలీస్ రహ్మహుల్లాహ్

గారు ఎంతో ప్రేమతో వారి వివాహంను ముబల్లిఘ్ గారైన షేక్ ముబారక్ అహ్మద్ గారితో చేయించారు. వారి మొదటి భార్య చనిపోయింది. వీరి భర్త కూడ మరణించారు. హజ్రత్ ఖలీఫతుల్ మసీహుస్సాలిస్ రహ్మ గారు షేక్ ముబారక్ అహ్మద్ గారు అందించిన జమాఅత్ సేవలకు సంతోషించి వారికి ఒక బహుమానంను ఇస్తున్నాను అని తెలిపారు. ఆపై ఈ సంబంధమును కుదుర్చారు. ఆ బహుమానంను సఫియా భేగం రూపంలో అందించడం జరిగింది. షేక్ గారు కూడ ఆ బహుమానంను ఎంతో విలువగా కాపాడుకున్నారు. షేక్ గారు వారిని చాలా గౌరవించారు. వారి మొదటి భర్త వారి యుక్త వయస్సులో మృతి చెందినందున వారి సంతానంను కూడ చాలా గొప్పగా చూశారు. వారి పెద్ద కుమారుడు షమీమ్ భట్టి గారు స్కూల్ మరియు కాలేజ్‌లో నా తోటి సహ విద్యార్థి. నేను కూడ చూశాను. షేక్ ముబారక్ గారు వారి పిల్లలను కూడ చాలా చక్కగా చూశారు. అలా వారి హక్కును చెల్లించారు. అదే విధముగా సఫియా భేగం కూడ షేక్ గారు జమాఅత్ సేవలో ఉండగా, ఒక జీవిత సమర్పితుని భార్యగా చాలా బాధ్యతలను నెరవేర్చినారు. చాలా తక్కువ మంది ముబల్లిఘ్‌ల భార్యలు ఇలా హక్కును చెల్లిస్తూ ఉంటారు. అతిథులకు కూడ ఆతిథ్య మర్యాధలు బాగుగా చేసేవారు. ఏనాడు కూడ ఎలాంటి ఫిర్యాదులు చేయలేదు. అదే విధముగా జమాఅత్ సభ్యుల కోసం కూడ దుఆలు చేసేవారు. షేక్ ముబారక్ అహ్మద్ గారి ఆధ్వార్యంలో ఉన్నటు వంటి ముబల్లిఘ్‌లతో, వారి కుటుంబ సభ్యులతో చాలా చక్కగా వ్యవహరించే వారు. నేను ఖలీఫాగా ఎన్నుకోబడిన తరువాత వారి అనుబంధము నాతో చాలా మేరుగు పడింది. ఖిలాఫత్ పట్ల చాలా అభిమానంను కల్గి ఉండటాన్ని నేను కూడ చూశాను. ఇలాంటి అభిమానంను చాలా తక్కువ మంది కల్గి ఉంటారు. అల్లాహ్ తాలా వారి స్థాయిని పెంచుగాకా!. వారి సంతానాన్ని కూడ జమాఅత్‌తో మరియు ఖిలాఫత్ తో విధేయులుగా ఉండునట్లు చూడును గాకా!.

మూడవ జనాజ నమాజ్ గౌ॥ అలీ అహ్మద్ రిటైర్డు ముఅల్లిమ్ వఖ్ఫే జదీద్ గారిది. వీరు జూన్ 18న 86 సంవత్సరాల వయస్సులో మృతి చెందారు. ఇన్నా లిల్లాహి వ ఇన్నా ఇలైహి రాజీవూన్. వారి తండ్రి హజ్రత్ మియాం అల్లాహ్ దత్తా గారు హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం గారి అనుచరులు. వారు 1903లో హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహి స్సలాం గారు జిహలంలో పర్యటిస్తున్న సమయంలో తమ గ్రామము నుండి 10 నుండి 12 మైళ్ళ దూరం ప్రయాణించి హుజూర్ అలైహిస్సలాం చేతిలో బైఅత్ చేయు భాగ్యమును పొందారు. మొత్తానికి వీరు 1965లో తమ జీవితాన్ని అంకితం చేశారు. 1967 నుండి 2008 వరకు సుమారుగా 41 సంవత్సరాల పాటు సింద్ మరియు పంజాబ్ రాష్ట్రాలలోని అనేక జమాఅత్‌లలో సేవలందించారు. వందలాది మంది బాల బాలికలకు స్త్రీ, పురుషులకు ఖుర్‌ఆన్ నేర్పించారు. వారి తబ్లీఘ్ మరియు దుఆల ఫలితముగా రెండు పదుల సంఖ్యలో అనేకులు జమాఅత్‌లో చేరు భాగ్యమును పొందినారు. అలీ గారు వసియ్యత్ కూడ చేశారు. వీరు తమ గుర్తుగా భార్య, భార్యతో పాటు ఇద్దరు కుమార్తేలు, ముగ్గురు కుమారులు గలరు. వారి ఒక కుమారుడు అబ్దుల్ హాది తారీఖ్ గారు ఘానాలో ముబల్లిఘ్‌గా పని చేయుచున్నారు. అక్కడి అంతర్జాతీయ జామియా అహ్మదియ్య లో 7 సంవత్సరాలు ఉపాధ్యాయుడిగా సేవలందిస్తున్నారు. ప్రస్తుతం నెలకొన్న పరిస్థుల కారణంగా వారు తన తండ్రి గారి జనాజ మరియు సమాధి కార్యక్రమములో పాల్గొనలేక పోయారు. వీరి సోదరుని ఇద్దరు కుమారులు కూడ మురబ్బిలుగా సేవలందిస్తున్నారు. అదే విధముగా వీరి కుమార్తే గారి ముగ్గురు కుమారులు హాఫిజే ఖుర్‌ఆన్‌లు గా సేవలందిస్తున్నారు.

మఘ్ఫూర్ అహ్మద్ మునీబ్ గారు జీవిత సమర్పితులు, మురబ్బి సిల్‌సిలా. ప్రస్తుత రోజులలో కేంద్రంలో సేవలందిస్తున్నారు. వారు ఇలా వ్రాసారు: గౌ॥ మౌల్వీ గారు జీవిత సమర్పితులకు, మురబ్బీలకు, ముఅల్లిమ్‌లకు ఆదర్శవంతులుగా నిలిచారు. తక్కువ మాట్లాదేవారు, చూపులు క్రిందికి మరల్చుకునేవారు, తమ బాధ్యతలో నిమగ్నమయ్యేవారు, దుఆలు చేసేవారు, న్యాయబద్ధత గలవారు, సోదరభావంతో మెలుగేవారు, ఖిలాఫత్ అహ్మదియ్యత్ కొరకు కవచంగా నిలిచేవారు, ఒకవేళ అసహనం కల్గినచో నచ్చజెప్పినచో అర్థం చేసుకునేవారు. పొదుపుగా జీవించేవారు. మౌల్వీ గారు చదువు నేర్పిన పిల్లలు ఈ రోజు పెరిగి పెద్దవారైనారు. అయినా కూడ వారి మనస్సులో వారి పట్ల ప్రేమాభిమానాలను కల్గి ఉన్నారు. అల్లాహ్ తాలా వారి స్థాయిని పెంచుగాకా!, వారి సంతానానికి, వారి పిల్లలలో కూడ వారి సత్కార్యములు అలవడును గాకా!.

ప్రస్తావించబడుచున్న మరొక జనాజ గౌ॥ రఫిఖా బిబి గారిది. వీరు బషీర్ అహ్మద్ డోగర్ గారి భార్యామణి. వీరు అహ్‌ది పూర్ నార్వాల్ జిల్లాకు చెందినవారు. వీరు మే 22న మృతి చెందారు. ఇన్నా లిల్లాహి వ ఇన్నా ఇలైహి రాజీవూన్. వారి కుటుంబంలో అహ్మదియ్యత్ వారి తాతా గారైన హజ్రత్ మలిక్ సర్దార్ ఖాన్ డోగర్ గారి ద్వారా చేరుకుంది. వీరు అనుచరులు. వారి కుమారుడు రియాజ్ అహ్మద్ డోగర్ గారు ఇలా వ్రాసారు: నాకు జ్ఞానం వచ్చిన నాటి నుండి వారిని చాలా నమాజ్ సల్పేవారిగా, పవిత్రు రాలిగా చూశాను. నమాజ్‌లు, రోజాలు పాటించేవారు. వారు చాలా సూరాలను కంఠస్థం చేశారు. ఉదయం వేళ పాలను వేడి చేస్తూ తఫూబాన్ అధ్యాయంను పఠించేవారు. క్రమం తప్పకుండా నమాజ్‌ను సల్పేవారు. ప్రతి నమాజ్‌లో ఒకరిద్దరు మనుమలు, మనుమరాల్లను తప్పకుండా తనతో పాటు నిలబెట్టుకునేవారు. తద్వారా వారిలో కూడ నమాజ్ పట్ల చాలా శ్రద్ధ కల్గుతుందని భావించేవారు. నమాజ్ తరువాత కూడ చాలా సమయం వరకు జాయే నమాజ్‌పై కూర్చొని తస్బీ చేసేవారు. పెద్ద పెద్దగా ఖుర్‌ఆన్ పారాయణం చేసేవారు. ఇంట్లో వారి ఖుర్‌ఆన్ పారాయణం మారుమ్రోగేది. వారికి చాలా అధ్యాయాలు కంఠస్థం వచ్చును. ఖిలాఫత్ పట్ల వారికి చాలా ప్రేమాభిమానాలు, ఇష్టాలు ఉండేవి. ఖలీఫా గారి దుఆల పట్ల చాలా నమ్మకంను కల్గి ఉండేవారు. తన కుమారుడు, మనుమడు, కుమార్తే కుమారుడు కూడ మురబ్బిలు అనే విషయాన్ని ప్రజలకు ఎంతో గర్వముగా చెప్పుకునేవారు. వారి పిల్లలను చాలా అధికముగా గుర్తు చేసుకుంటూనే మరోవైపు దేవుని అనుగ్రహం వలన తన వంశం ప్రపంచ నలుమూలలో వ్యాపించిందని ఎంతో గర్వముగా చెప్పుకునేవారు. వారి గుర్తుగా 6 గురు కుమారులు, ఒక కుమార్తే మరియు కుమారుల కుమార్తేల కొడుకులు కూతుళ్ళు గలరు. వారి ఒక కుమారుడు రియాజ్ అహ్మద్ డోగర్ గారు తంజానియాలో జమాఅత్ సేవ చేయు భాగ్యమును పొందుతున్నారు. ప్రస్తుతం నెలకొన్న పరిస్థితుల కారణంగా వీరు కూడ వారి జనాజలో, సమాధిలో పాల్గొనలేక పోయారు. అల్లాహ్ తాలా వారికి సహనంను, ఓర్పును అందించుగాకా!, వారి కుమార్తే కుమారుడు అదీల్ అహ్మద్ డోగర్ గారు పాకిస్తాన్‌లో మురబ్బిగా సేవలందిస్తున్నారు. వారి మరొక మనుమడు అజీజం అయాజ్ అహ్మద్ డోగర్ గారు ఘానాకు చెందిన అంతర్జాతీయ జామియాలో 5వ సంవత్సరంలో విద్యనభ్యసిస్తున్నారు. అల్లాహ్ తాలా వీరిని క్షమించుగాకా; వీరిని కరుణించుగాకా, వీరి స్థాయిని పెంచుగాకా, వారి సంతానానికి కూడ వారి సత్కార్యములను కొనసాగించు భాగ్యమును కల్పించుగాకా!

అదే విధముగా నేను గత జుమాలలో ప్రస్తావించిన వారి పరోక్ష జనాజ నమాజ్‌లను కూడ చదువించెదను. పరిస్థితుల వలన ఆ సమయంలో పరోక్ష నమాజ్ చదువించలేదు. వారిలో నాసిర్ సయీద్ అహ్మద్ గారు, గులాం ముస్తఫా గారు, ఇస్లామా బాద్‌కు చెందిన డాక్టర్ నఖీఉద్దీన్ గారు, జుల్ఫీగారు గారు మురబ్బి ఇండోనేషియా గార్లు గలరు. అల్లాహ్ తాలా వీరందరిని క్షమించుగాకా! , వారందరిని కరుణించుగాకా!. (ఆమీన్).

(గత సంచిక తరువాత)

హన్ఫీలకు ప్రవక్త అనుచరుడు రకాన (ర) గారు తన భార్యకు ఒకే వేదికపై ఇచ్చిన మూడు తలాక్‌లను ఒకే తలాక్‌గా భావించి తన తలాక్‌ను వెనుకకు తీసుకొమ్మని ఆదేశించిన ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం గారి హదీస్ పట్ల చాలా అవగాహన ఉన్నప్పటికి కూడ వారు ఆ హదీస్ ప్రకారం సమస్యను పరిష్కరించడం లేదు. ఇదెంతో విచారించదగిన విషయం.

హన్ఫీలు హజ్రత్ ఉమర్ (ర) చేసిన తీర్మానమును తమ అభిమతమునకు ఆధారముగా చూపుదురు. ఆ తీర్మాణమేమనగా ఒక సందర్భములో వారిట్లు తెల్పిరి: ఒకవేళ ఏవరైన ఒకే వేదికపై మూడు తలాక్‌లను ఇచ్చినచో మేము దానిని ఒకటి గాకా మూడింటిగా భావించెదము. ఈ తీర్మాణంలో గల ఆంతర్యమేమనగా పవిత్ర ఖుర్‌ఆన్ మరియు అహదీసు బోధనలకు భిన్నముగా ఒకే వేదికపై మూడు తలాక్‌లు ఇచ్చు ఆచారము విశృతమైన కాలంలో, ఇస్లాం ధర్మ శాస్త్రము అపహాస్యమునకు గురి కాకుండా ఉండుటకు, సహాభాలతో (అనుచర వర్గంతో) సంప్రదింపులు జరిపిన తరువాత వారిని శిక్షించు ఉద్దేశంతో ఒకే వేదికపై ఇచ్చు మూడు తలాక్‌లను ఇకపై మూడు తలాక్‌లుగానే భావించాలని, తలాక్ ఇచ్చిన వ్యక్తికి తలాక్ రద్దు చేసుకొనే అవకాశం కల్పించకూడదని, ఇకపై అట్టి తలాక్‌ను తలాక్-ఏ- బత్తగా ( మరల ఆ వ్యక్తితో వివాహం చేసుకునే అవకాశం లేకుండా ఇచ్చే విడాకులు) గుర్తించాలని ఆదేశము జారి చేసిరి. వాస్తవానికి హజ్రత్ అబూబకర్ (ర) గారి పూర్తి ఖిలాఫత్ కాలంలో మరియు హజ్రత్ ఉమర్ (ర) ప్రారంభపు రెండు సంవత్సరముల వరకు ఏ వ్యక్తి అయినా తన బార్యకు ఒకే వేదికపై మూడు తలాక్‌లు ఇచ్చినను వాటిని ఒకే తలాక్‌గా భావించేవారు. ఆ వ్యక్తి మరల తలాక్‌ను రద్దు చేసుకునే అవకాశమును కల్పించేవారు. కాని పైన వివరించినట్లు ఒకే వేదికపై మూడు తలాక్‌లు ఇచ్చు ఆచారము పవిత్ర ఖుర్‌ఆన్ మరియు అహదీస్ బోధనలకు పూర్తి విరుద్ధం కావున, ఈ ఆచారమును అరికట్టుటకై హజ్రత్ ఉమర్ (ర) గారికి ఇలాంటి కఠినమైన నిర్ణయమును తీసుకోవలసి వచ్చినది. ఫలితముగా విడుకులిచ్చుటకు సిద్ధముగా ఉన్న వ్యక్తి ఒకటి పది సార్లు ఆలోచించి తగు నిర్ణయము తీసుకునే అవకాశం ఎర్పడును. అంతేగాకా ఈ నిర్ణయము వలన వివాహితల గౌరవం కూడ కాపాడబడినట్లగును. లేనిచో వారికి ఇష్టము వచ్చిన ప్రతిసారి విడాకులు ఇస్తున్నట్లు ప్రకటించడం, ఆ తరువాత ఆ ప్రకటనను రద్దు చేయడం ఒక ఆటగా మారినది, దీని వలన అట్టి వివాహితలను పలువురు పలు రకాలుగా హేళన చేసేవారు. కాని ఈ నిర్ణయముతో భార్య, భర్తల మధ్య శాశ్వత విడాకులు చెల్లుబాటు కావడం వలన అతడు తన తప్పును తెలుసుకొనినా తప్పును సరిదిద్దుకోని ధర్మ శాస్త్రముతో ఆటలు ఆడుకోకుండా ఇకపై సత్ప్రవర్తనతో వ్యవహరించునని ఆలోచించడమైనది. ఈ నిర్ణయమును గూర్చి సహీ ముస్లిం కితాబు త్తలాక్‌లో ఈ విధముగా గలదు:

అనువాదము: హజ్రత్ అబ్దుల్లాహ్ బిన్ అబ్బాస్ (ర) ఇలా ఉల్లేఖించిరి, రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం కాలంలో, హజ్రత్ అబూబకర్ (ర) కాలంలో మరియు హజ్రత్ ఉమర్ (ర) ఖిలాఫత్ ప్రారంభపు రెండు సంవత్సరముల వరకు మూడు తలాక్‌లను ఒకే తలాక్‌గా భావించేవారు. హజ్రత్ ఉమర్ (ర) ఇలా ఉల్లేఖించిరి; ప్రజలు తలాక్ ఇచ్చు విషయంలో తొందర పడుచున్నారు. వాస్తవానికి వారికి ఈ విషయములో ఒక నిర్దేశిత సమయం కూడ గలదు. కావున ఇలాంటి తొందర పాటు గల వ్యక్తులకు గుణపాఠం నేర్పుటకై ఎందుకు మనము ఒకే వేదికపై ఇచ్చిన మూడు తలాక్‌లను మూడుగా భావించకూడదు. ఈ విధముగా వారు ఆ ఆదేశమును జారి చేసిరి.

హన్ఫీలు హజ్రత్ ఉమర్ (ర) గారి ఈ నిర్ణయాన్ని ఆచరిస్తూ ఒకే వేదికపై ఇచ్చిన మూడు తలాక్‌లను మూడుగా భావిస్తున్నారు. కాని విద్యావంతులందరు హజ్రత్ ఉమర్ (ర) గారి ఈ నిర్ణయము కేవలం వారికి గుణపాఠం నేర్పుటకని, అది తాత్కలికమైనదని, శాశ్వతమైనది, ప్రళయ కాలము వరకు ఆచరణయోగ్యమైనది కేవలం పవిత్ర ఖుర్‌ఆన్ చూపిన మార్గమేనని భావిస్తున్నారు. అహ్మదియ్యా జమాఅత్ కూడ ఈ అభిమతమునే కల్గియున్నది. అందుకే ఫిక్‌హ్ అహ్మదియ్యా పర్సనల్ లా లో విషయము ఈ విధముగా వ్రాయబడి యున్నది.

“ విశ్వాసభరితమైన ఉల్లేఖనంల ద్వారా నిరూపితమైన విషయమేమనగా, ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం ప్రవక్తృత్వ సమయమంతయు మరియు హజ్రత్ అబూబకర్ సిద్దీఖ్ (ర) ఖిలాఫత్ కాలమంతయు అదే విధముగా హజ్రత్ ఉమర్ (ర) గారి ప్రారంభపు రెండు సంవత్సరముల కాలము వరకు ఒకే వేదికపై ఇచ్చిన మూడు తలాక్‌లను ఒకే తలాక్‌గా భావించడమైనది. కాని హజ్రత్ ఉమర్ (ర) ఇలా విచారమును వ్యక్తపరుస్తూ, ధర్మ శాస్త్రము కల్పించిన ఒక అవకాశమును కొందరు దుర్మార్గులు హేళన చేయుచుండిరి. కావున ఇలాంటి తొందర పాటు గల వ్యక్తులను బంధించి, ప్రజలను హెచ్చరించుటకై ఒకే వేదికపై వారు ఇచ్చిన మూడు తలాక్‌లను మూడుగానే భావించాలనే ఆదేశమును జారి చేయడమైనది. కావున హజ్రత్ ఉమర్ (ర) గారి ఈ ఆదేశము కేవలం తొందర పాటు గల వారిని శిక్షించడం కోసమే కావున ఈ ఆదేవము శాశ్వతమైనది కాదని నిర్ధారించడమైనది.” (ఫిఖ్‌హ్ అహ్మదియ్యా పర్సనల్ లా పుట 80)

ఒక ముసల్మాను వ్యక్తికి ఇస్లాం ధర్మ శాస్త్రము మూడు సార్లు తలాక్ ఇచ్చు అవకాశంను కల్పించినది. కాని ఒకే వేదికపై మూడు తలాక్‌లు ఇచ్చుటకు అనుమతి ఇవ్వలేదు. కేవలం మూడు వివిధ సమయాలలో మూడు తలాక్‌లను ఇచ్చు హక్కును మాత్రం కల్పిస్తున్నది.

వాస్తవానికి మూడు వివిధ కాలాలో మూడు తలాక్‌లను ఇచ్చు హక్కును కల్పించి వివాహ బంధం శాశ్వతముగా విడుపోకుండా పదే పదే ఆలోచించుకునే అవకాశంను కల్పించి ధర్మ శాస్త్రము పురుషునిపై ఎంతో ఉపకారం చేసినది. ఈ మూడు కాలాలలో పొరపాటున లేదా మూర్ఖత్వంలో వేసిన తప్పటడుగులను సరిదిద్దుకునే అవకాశంను కల్పించినది. తలాక్ ఇచ్చిన తరువాత తాను తెలుసుకున్న తప్పును పాశ్చాత్తపము చెందుతూ, బాధ పడుతు తనను తాను సంస్కరించుకునే ఒక అవకాశం లభించినచో భాగుంటుంది. అలా కానిచో తప్పును తెలుసుకున్న తరువాత సరిదిద్దుకునే అవకాశమును ధర్మ శాస్త్రము కల్పించలేదని ధర్మ శాస్త్రముపై నిందలు వేయుదురు. అలా అయినచో అట్టి ధర్మ శాస్త్రము సంపూర్ణమైన ధర్మ శాస్త్రముగా నిలువలేదు.


**హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం సత్యమునకు ఒక గొప్ప నిదర్శనము**

وَلَوْ تَقَوَّلَ عَلَيْنَا بَعْضَ الْأَقَاوِيلِ. لَأَخَذْنَا مِنْهُ بِالْيَمِينِ. ثُمَّ لَقَطَعْنَا مِنْهُ الْوَتِينَ.

అనగా కొన్ని విషయములను అతడు (ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం) మా వైపు అంటగట్టి యుండినచో మేము అతనిని తప్పక కుడి చేతితో బంధించువారము. తరువాత నిశ్చయముగా మేము అతని మెడనరమును కోసివేయువారము. (అల్‌హాఖ్ఖహ్:45-47)

అహ్మదియ్యా జమాఅత్ స్థాపకులైన హజ్రత్ అఖ్దస్ మిర్జా గులాం అహ్మద్ ఖాదియాని మసీహ్ మౌవూద్ మహ్దీ మహూద్ అలైహిస్సలాం ఇస్లాం సత్యము, ఆంహజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లంతో తన ఆధ్యాత్మిక బంధము గురించి అనేక సార్లు అల్లాహ్ తఆలా ప్రమాణము చేయుచు “నేను అల్లాహ్ తఆలా తరపున అవతరించినాను” అని చెప్పినారు. ఇటువంటి ఎన్నో ఉపదేశములను సమకూర్చి ఒక పుస్తకము

**“అల్లాహ్ ప్రమాణము”**

పేరిట ప్రచురించబడినది. ఈ పుస్తకమును పొందుటకు ఆసిక్త గలవారు క్రింది చిరునామా/ఇ మెయిల్ ద్వారాసంప్రదించి ఉచితముగా పొందగలరు.
Postal Address: Muhammad Javed Ahmad, H.No. 3-4-772, Opp: C.C.Shroff Hospital, BARKATPURA, KACHIGUDA, 500 027.
Mobile:98663 58609,75693 58609, email: javidashu123@gmail.com

కాని ఇక్కడ విచారించదగిన విషయము ఏమిటనగా, ధర్మ శాస్త్రము కల్పించిన ఈ అవకాశమును కొందరు స్వార్థ ఉలమాలు, మూర్ఖపు ప్రజానికము అపహాస్యము చేయడమే గాకా, కరుణతో కూడిన ఈ సౌలభ్యమును శాపముగా మార్చుతున్నారు.

ఇస్లాం ధర్మ శాస్త్రము ప్రకారము ని:ఖా (వివాహ బంధం) ఎంతో పవిత్రమైన ఒప్పంధం. ఇంతటి పవిత్రమైన ఈ బంధం కేవలం చిన్న చిన్న విషయాలకే, కొద్ది పాటి అలజడులకే తెంగింపులు చేసుకోవాలని ఇస్లాం ధర్మ శాస్త్రము కోరుకోవడం లేదు. కాని అతి క్లిష్టమైన సమయంలో భార్య, భర్తల మధ్య సయోధ్యత కుదరక వారి వైవాహిక జీవనం కొనసాగని పరిస్థితులలో ఒకరి వలన మరొకరి జీవితం పూర్తిగా నాశనం కాకుండ ఉండుటకు మాత్రమే తమ పవిత్ర మైన ఒప్పంధంను రద్దు చేసుకొనుటకు అవకాశమును కల్పించినది. ఆం హజ్రత్ సల్లల్లాము అలైహి వసల్లం విడాకుల పట్ల అయిష్టతను చూసేవారు. ఈ విషయమును గూర్చి ఇట్లు ఉపదేశించిరి. **అబ్ ఘజుల్ హలాలి ఇలల్లాహి త్తలాక్.**

అనగా అనుమతించబడిన, చట్టబద్ధమైన విషయాలలో కూడ అల్లాహ్ తాలాకు అయిష్టత కల్గించు విషయం విడాకులు.

ఈ విషయంలో మరల తెల్పునదేమనగా, వివాహాం వలన ఇస్లాం ధర్మ శాస్త్రము పురుషునికి మూడు సార్లు తలాక్ (విడాకులు) తెల్పుకునే అవకాశంను కల్పించినది. కాని ఆ మూడు అవకాశాలను ఒకే వేదికపై ఒకే సారి ఉపయోగించు కొనుటకు మాత్రం అనుమతి ఇవ్వలేదు. ఎప్పుడైనా ఒక ముసల్మాను వ్యక్తి తన భార్యకు తలాక్ (విడాకులు) ఇవ్వదలచినచో ముందుగా ఒకే తలాక్ ఇవ్వాలి, అది మాట పూర్వకమై లేదా వ్రాతపూర్వకమై యుండాలి. ఇద్దరు సాక్ష్యుల సమక్ష్యంలో ఆ సమాచారమును తన భార్యకు అందించాలి. ఆ సమాచారం అందిన రోజు నుండే తలాక్ యొక్క వ్యవధి ప్రారంభమగును. అనగా తలాక్ ప్రక్రియ ప్రారంభమగును. ఈ ప్రక్రియ ప్రారంభమైన నాటి నుండి పురుషునికి 90 రోజుల వ్యవధి ఉంటుంది. ఈ 90 రోజులలో అతడు తన మనస్సు మార్చుకొన్నచో తాను ఇచ్చిన తలాక్‌ను రద్దు చేసుకోవచ్చును. దీనినే ఫిఖ్హ (ధర్మ శాస్త్రము ) ప్రకారం తలాక్-ఏ- రజ్ఈ అందురు. తలాక్-ఏ-రజ్ఈ లో వ్యవధి కన్న ముందే ఇచ్చిన తలాక్‌ను రద్దు చేసుకున్నందున రద్దు చేసుకున్న రోజు నుండి మరల వైవాహిక జీవితం ప్రారంభించవచ్చును. కాని ఒకవేళ అతడు ఇచ్చిన తలాక్‌ను 90 రోజులలో రద్దు చేసుకోనట్లైతే అప్పుడు తలాక్ ప్రక్రియ పూర్తి అగును. దీనినే ఫిఖ్హ ప్రకారం తలాక్-ఏ- బాయిన్ అందురు. తలాక్-ఏ-బాయిన్‌లో సమయం మించి పోయినందున భర్తకు వ్యవధి దాటిన తరువాత రద్దు పర్చుకునే అవకాశం ఉండదు. కాని ఇరువురి మనస్పర్థాలు, భేదాభిప్రాయాలు దూరమై, తమ తప్పును తెలుసుకుని మరల తమ వైవాహిక జీవితం ప్రారంభించదలచినచో వారు మరల నూతనముగా నిఖాహ్ (వివాహం) చేసుకోవలసి యుండును. మరల హక్కు మెహర్ చెల్లించవలసి యుండును. పై రెండు తలాక్ విధానాలలో ఏ విధానం పూర్తి అయినను అనగా తలాక్ ఇచ్చిన పిదప వ్యవధిలో రద్దు చేసుకున్నను, రద్దు చేసుకోలేక పోయినను భర్త వైపు నుండి ఒక తలాక్ పూర్తి అయినట్లుగా లెక్కించబడును.

ఇది ధర్మ శాస్త్రము ప్రకారం తలాక్ ఇచ్చే విధానం. వ్రాత పూర్వకముగా లేదా నోటి ద్వారా ఇద్దరు సాక్ష్యుల మధ్య తలాక్ ఇచ్చుటకు ముందు ఎన్నో ప్రక్రియలను దాటవలసి ఉంటుంది. అందులోక ప్రక్రియ భార్య, భర్తల మధ్య సయోధ్యత కుదుర్చుటకు పూర్తిగా ఇరుపక్షల వారు ప్రయత్నించుట. దీనినే తహకీమ్ అందురు. ఒకవేళ సయోధ్యత కుదరక పోయినను తలాక్ ఇచ్చినను 90 రోజుల వ్యవధిలో భర్తకు తాను తీసుకున్న నిర్ణయముపై ఆలోచించుకునే పూర్తి అవకాశము గలదు. ఈ వ్యవధిలో మనసు మార్చుకున్నచో తాను ఇచ్చిన తలాక్‌ను రద్దు చేసుకోవచ్చును. తలాక్ ను ఒకటి తరువాత మరొకటిగా ఉపయోగించుకోవాలని, వివిధ సమయాలలో చాలా గాఢముగా ఆలోచించి తప్పని పరిస్థితులలో మాత్రమే ఉపయోగించుకోవాలనేదే ఇస్లాం ధర్మశాస్త్ర ఆకాంక్ష. అలా కానిచో మూడే కాదు మూడు లక్షల సార్లు తలాక్‌ను ఉపయోగించుకునే హక్కు ఉన్నను వాటిని ఒకే సమయంలో ఒకే వేదికపై ఉపయోగించుకున్నచో వాటి వలన ఎలాంటి ప్రయోజనం చేకూరదు. ఒకవేళ ధర్మ శాస్త్రము ఆకాంక్ష కూడ ఒకే వేదికపై మూడు తలాక్‌లు ఇచ్చుటయే అయినచో అలాంటప్పుడు మూడు తలాక్‌ల అవసరం ఏమి యున్నది? ఒక్కటే చాలును కదా!. ఈ విషయాన్ని చాలా నిశితముగా ఆలోచించుము. ఇదే కాకుండా ఒకవేళ ఒకే వేదికపై మూడు తలాక్‌లు ఒకేసారి ఇచ్చినచో, ఆ మూడు తలాక్‌ల ప్రక్రియ పూర్తి అయినచో తమ తప్పును తెలుసుకుని సరిదిద్దుకునే అవకాశం వారికి ఎక్కడ లభిస్తుంది?. లభించదు. ఇలా అయినచో తప్పును సరిదిద్దుకునే అకాశము కల్పించలేదని ధర్మ శాస్త్రముపై ఆరోపణలు తలెత్తును. కావున ఈ ప్రకారముగా చూసినచో ఇస్లాం ధర్మ శాస్త్రములో ఒకే వేదిక మూడు తలాక్‌లు ఇచ్చే ఆచారానికి ఎలాంటి ప్రాముఖ్యత లేదని పవిత్ర ఖుర్‌ఆన్ మరియు హదీస్‌ల ఆధారముగా తెలుస్తుంది. ఒకవేళ ఎవరైనా మూర్ఖముగా, అవివేకముగా ఒకే వేదికపై మూడు తలాక్‌లు ఇచ్చినను దానిని ఒకే తలాక్‌గా భావించడం జరుగుతుంది గాని మూడు తలాక్‌లుగా మాత్రం కాదు. పవిత్ర ఖుర్‌ఆన్‌లో అల్లాహ్ తాలా ఎంతో స్పష్టముగా ఈ విషయమును ఈ విధముగా తెలియజేసెను, **అత్తలాకు మర్రతాని ఫ ఇమ్‌సాకున్ బి మఆరుఫిన్ అవ్ తస్రీహున్ బి ఇహ్‌సానిన్** అనగా రద్దు చేసుకొనుటకు వీలు కల్గు తలాక్‌లు కేవలం రెండు సార్లు మాత్రమే, అందుకు అనుచర వర్గం ఓ రసూలుల్లాహ్ మూడవ తలాక్‌ను గూర్చి ఎక్కడ ఉన్నదని ప్రశ్నించగా, హుజూర్ సల్లల్లాహు అలైహి వసల్లం **ఫ ఇమ్‌సాకున్ బి మఆరుఫిన్ అవ్ తస్రీహున్ బి ఇహ్‌సానిన్** లో ఉన్నదని తెల్పిరి. ఇక్కడ రెండు సార్లు అని తెల్పిన దానిలోనే ఒకటి తరువాత మరొకటి అనే అర్థం గలదు. అనగా క్రమ క్రమముగా రెండు వేరు వేరు సందర్భాలలో రెండు తలాక్‌లు ఇవ్వలెను. ఆ తరువాత ఇచ్చే మూడవ తలాక్‌తో వివాహ బంధం పూర్తిగా తెగిపోతుంది. ఆ భార్య, భర్తలు జీవితంలో ఎన్నడు మరల వివాహం చేసుకోకూడదు. ఒకవేళ చేసుకోదలచినచో పవిత్ర ఖుర్‌ఆన్‌లో గల **హత్తా తన్‌కిహ జౌజన్ ఘైరహు** అనే ఆదేశమును పూర్తి చేయవలసి యుండును.

హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం ఇట్లు తెల్పిరి:

"ఒకవేళ ఒకే వేదికపై మూడు తలాక్‌లు ఇచ్చినచో ఆ వ్యవధి పూర్తి అయిన తదుపరి కూడ మరల తన పూర్వపు భార్యతో వివాహం చేసుకునే అవకాశంను ఆ భర్తకు కల్పించడం జరిగినది. ఎందుకనగా ఆ తలాక్ ధర్మ బద్ధమైన తలాక్ కాదు. వాస్తవానికి పవిత్ర ఖుర్‌ఆన్‌ను క్షుణ్ణముగా పరిశీలించినచో తెలియునదేమనగా భార్య, భర్తలు ఇరువురు తమ వైవాహిక జీవితంను వదులుకొని వేరు వేరుగా జీవనం కొనసాగించడం దేవునికి ఏ మాత్రం ఇష్టం లేదు. ఇందు మూలముగానే అతడు తలాక్ విషయంలో ఎన్నో కఠిన నిబంధనలను ఏర్పాటు చేయడం జరిగినది. నిర్దేశిత సమయం ప్రకారం మూడు తలాక్‌లు ఇవ్వడం, వారు ఒకే చోట కలసి మెలసి ఉండడం మొ॥ ఆంక్షలన్ని బహుశా వారు ఏదో ఒక రోజు తమ మనస్పర్థాలన్నింటిని వదిలి పరస్పరం సయోధ్య కుదుర్చుకుందురనే ఆకాంక్షతోనే విధించడం జరిగినది. .......... అల్లాహ్ తాలా ఈ విధముగా తెలుపెను. **అత్తలాకు మర్రతాని** (బఖ్రా: 230) అనగా రెండు సార్లు తలాక్ ఇచ్చిన తరువాత ఆమెను ఇకపై మంచిగా తన దాంపత్యములో ఉంచుకోవలెను లేదా ఉపకారము చేయుచూ ఆమెను సాగనంపవలెను. ఒకవేళ చాలా కాలం గడిచిన తరువాత కూడ వారిలో సయోధ్య కుదరనిచో ఇకపై వారి మధ్య సయోధ్య కుదురుతుందనే నమ్మకం చాలా తక్కువగా ఉండును." **(మల్ఫూజాత్ సంపుటి 3, పుట 213).**

ఏది ఏమైనప్పటికి కొన్ని వర్గాల వారు ఒకే సారి ఇచ్చిన మూడు తలాక్‌లను మూడుగానే భావిస్తారు. మరియు దానిని తలాక్-ఏ- బిత్తగా (తిబుల్ తలాక్‌గా) కూడ ఆమోదిస్తారు. అనగా భార్య, భర్తల మధ్య వివాహ బంధం ఇకపై శాశ్వతముగా రద్దు అయిపోవునట్టి తలాక్. కాని ఇది ఇస్లాం బోధలనకు పూర్తిగా విరుద్దమైన ఆచారం. ఒకసారి మానవుడు తప్పటడుగు వేసినచో ఆ తరువాత పడు అడుగు కూడ తప్పటడుగే అవుతుంది. కావున ఇలాంటి దురాచారాలను అనుసరించడం వలనే ముసల్మానులలో హలాల (తలాక్ ఇచ్చిన మహిళకు ఒక రోజు కోసం ఇతరులతో పెళ్ళి చేయించి,

EDITOR
SYED RASOOL NIYAZ
Mobile. :+91 9493113322
SUB EDITOR:
MUHAMMAD AKBAR
Mobile. :+91 9948692101
e-mail: badartel001@gmail.com

REGISTERED WITH THE REGISTER OF THE NEWS PAPERS FOR INDIA AT NO: PUNTEL/2016/68817

Weekly **BADAR** Qadian బదర్ వార పత్రిక ఖాదియాన్

Distt: Gurdaspur (Pb.) INDIA Qadian - 143516

POSTAL REG NO GDP-38/2020-2022, Vol. 5. Thursday, 20 AUG 2020 Issue No. 34.

MANAGER
NAWAB AHMAD
Mobile. : +91 94170-20616
e-mail:managerbadrqnd@gmail.com
website:www.akhbarbadarqadian.in
www.alislam.org/badr

ANNUAL SUBSCRIPTION:Rs.500/- (Per Issue: 9/- ) (WEIGHT: 20-50, grms / issue)

రెండవ రోజు తలాక్ ఇప్పించి, ముందు విడాకులు ఇచ్చిన వ్యక్తితో మరల వివాహం చేయడం) వంటి నీచమైన, సిగ్గు మాలిన ఆచారము జన్మించినది. ఈ ఆచారము ద్వారా కొందరు స్వార్థ పరులైన ఉలమాలు అమాయకపు మహిళలను వినాశనపు గుండంలోకి నెట్టుచుండిరి. అల్లాహ్ తాలా వారికి వివేకం, విజ్ఞానంను అందించుగాకా!, వీరు ఈ కాలపు వాగ్దాత మసీహ్ మరియు మహ్దిని విశ్వసించి వారి ఇరు లోకములను సంస్కరించుకొను గాకా!.

అహ్మదియ్య ముస్లిం జమాఅత్ ఇలాంటి దురాచారాలన్నింటిని తీవ్రముగా వ్యతిరేకిస్తుంది. తలాక్ విషయంలో ఇస్లాం సరైన బోధనను జమాఅత్ అహ్మదియ్య తమ ఫిఖ్హా పుస్తకములోని 78వ పేజిలో ఈ విధముగా పొందుపర్చినది:

“ ఫిఖ్హా అహ్మదియ్య........ఒకే వేదికపై ఇచ్చిన మూడు తలాక్‌లను, దాని ఫలితమును అంగీకరించదు. పైగా ధర్మ శాస్త్రము మూడు సార్లు వినియోగించు కొమ్మని ఆదేశించిన విషయంను మూడు వివిధ కాలాలలో వినియోగించుకోవాలని కూడ తేల్చి చెప్పినది.

హజ్రత్ ఇబ్నే అబ్బాస్ (ర) ఇలా ఉల్లేఖించిరి. రకానా బిన్ అబ్దుల్ అజీజ్ తన భార్యకు మూడు తలాక్‌లు ఒకేసారి ఇచ్చేను. ఆ తరువాత తాను చేసిన తప్పిదమునకు చాలా పాశ్చాత్తాపము చెందెను. ఉల్లేఖుడు మరల ఈ విధముగా తెలుపెను. ఈ విషయమును గూర్చి తెలుసుకొనుటకు ఆః హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం నీవు ఏ విధముగా తలాక్ ఇచ్చావని ప్రశ్నించిరి. అందుకు రకాన (ర) నేను మూడు తలాక్‌లు ఇచ్చానని సమాధానం చెప్పెను, అందుకు హుజూర్ గారు ఒకే వేధికపై మూడు తలాక్‌లు ఇచ్చావా? అని మరల ప్రశ్నించిరి. అందుకు అవునని వారు (ర) సమాధానం ఇచ్చిరి. అప్పుడు ఆః హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం అది ఒక తలాక్‌గానే పరిగణించ బడుతుంది, కావున నీవు కోరుకున్నచో నీ తలాక్‌ను రద్దు చేసుకొన వచ్చునని సూచించిరి. ”

**(ముస్నద్ అహ్మద్ బిన్ హంబల్, సంపుటి 4, పుట 215, ఫిఖ్హ అహ్మదియ్య పుట 80)**

అదే విధముగా హదీస్‌లలో కూడ ఈ విషయం ఇలా గలదు. ఒక వ్యక్తి తన భార్యకు ఒకే వేధికపై మూడు తలాక్‌లు ఇచ్చిన విషయంను గూర్చి ఆః హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లంనకు విన్నవించగా, ఆః హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం చాలా అయిష్టతను ప్రదర్శించుతూ నేను మీ మధ్యలో ఉండగానే మీరు దైవ గ్రంథముతో ఆటలు ఆడుచున్నారా? అని మందలించిరి.

**(సునన్ నిసాయి, కితాబు త్తలాక్, బాబ్ అన్సలానుల్ మజ్మూఅతు)**

వివాహం సమయంలో అబ్బాయిని, అమ్మాయిని ఇరువురి సమ్మతంను అడిగి తెలుసు కున్నప్పుడు విడాకుల విషయంలో అమ్మాయి ఇష్టా ఇష్టాలను తెలుసుకోకుండా కేవలం అబ్బాయి సమ్మతంనే ఎందుకు పరిగణంలోకి తీసుకుంటారు? అనే ఆరోపణను నేటి కాలంలో చాలా అధికముగా లెవనెత్తడం జరుగుతుంది.

అందుకు ప్రథమ సమాధానం ఏమిటనగా, ఇస్లాం ధర్మము పురుషులకు, స్త్రీలకు ఒకరి నుండి మరొకరు వేరు కావడం కోసం ఇరువురికి పూర్తి అధికారములను ఇచ్చినది. పురుషునికి తలాక్ ఇచ్చు అధికారంను ఇచ్చినట్లే, స్త్రీలకు కూడ ఖులహ ద్వారా భర్త నుండి వేరు అయ్యేందుకు పూర్తి హక్కు నిచ్చినది. అందుకు భర్త సమ్మతంతో ఎలాంటి పని లేదు. వాస్తవం ఏమిటనగా హిందు పర్సనల్ లా లో ఎన్నో సమస్యలను ఎదుర్కొన్న తరువాత విడాకులను అమోదించడం జరుగుతుంది. కాని పరస్పర ఒప్పందం అనే నిబంధనల వలన ఆ విడాకులు ఆచరణాత్మకమైన కార్యరూపంను దాల్చలేక పోవుచున్నాయి. ఫలితముగా భార్య భర్తల మధ్య, వారి కుటుంబాల మధ్య విభేదాలు అధికమై చివరికి ప్రాణాలు తీయడం లేదా ప్రాణాలు తీసుకోవడం వంటి పరిస్థితులు ఎదురవుచున్నవి. భార్య నుండి శాశ్వత విముక్తి పొందడం కోసం ఆమేను హతమార్చడం కన్న భర్తలకు మరొకదారి కనిపించడం లేదు. లేదా ఈ అసంపూర్ణమైన విడాకుల వలన పురుషుడు మరొక స్త్రీని వివాహమాడ కుండానే ఆమేతో కలసి వైవాహిక జీవనంను కొనసాగిస్తున్నాడు. ఫలితముగా అట్టి మహిళల హక్కులు కూడ నేల రాలుతున్నాయి. ఇవి ప్రతి గ్రామములలో, ప్రతి పట్టణాలలో మనకు వినిపించే కథలు. అందుకే ఇస్లాం ధర్మం ఇలాంటి దుర్ఘటణలు చోటు చేసుకోకుండ ఉండుటకు తగు ముందు జాగ్రతలు తీసుకొనుచు విడాకులలో ప్రత్యర్థి సఖ్యతను నిబంధనగా పేర్కొనలేదు.

రెండవ సమాధానం ఏమిటనగా: విడాకులు ఇచ్చునప్పుడు భార్య ఇష్టా ఇష్టాలను తెలుసుకోవలసిన అవసరం లేదని చెప్పడం వాస్తవమే అయినా, ఒకవేళ భార్య భర్తలు ఇరువురు పరస్పరం సంప్రదింపులు జరుపుకొని ఒక అవగాహనకు వచ్చి విడాకులు తీసుకోదలచినచో అట్టి ప్రక్రియను ధర్మ శాస్త్రము ఎక్కడా ఖండించలేదు. పైగా ఇలాంటి ప్రక్రియను ఎంతో సధారముగా అహ్వానిస్తున్నది. కాని ఇది అందరి విషయంలో సాధ్యం కాదు. మొత్తానికి ఏ వ్యక్తి అయినా విడాకులు ఇచ్చుటకు ముందు ఒకవేళ తన భార్యతో సంప్రదింపులు జరిపి విడాకులు ఇవ్వదలచుకున్నచో ఈ విధానాన్ని ధర్మ శాస్త్రము ఎక్కడ తప్పు పట్టలేదు.

కొద్ది సేపు మనం విడాకులు ఇచ్చుటకు భార్య అంగీకారం తప్పనిసరి అని భావించినచో దాని పరిణామాలు ఎలా ఉండునో ఒక్కసారి చూద్దాం. విడాకులకు ముందు ఒకవేళ భార్యను సంప్రదించినచో భార్య నుండి రెండు సమాధానలు వచ్చును. ఆమే (1) విడాకులకు సంఘీభావం తెలుపడం. (2) విడాకులను తిరస్కరించడం. ఒకవేళ మెదటి సమాధానం వచ్చినచో అనగా భార్య కూడ భర్త నుండి విడాకులు ఆశించుచున్నచో ఇందులో ఎవరికి ఎలాంటి అభ్యంతరాలు ఉండవు. కాని ఒకవేళ రెండవ సమాధానం వచ్చినచో అనగా భార్య విడాకులను తిరస్కరించినచో, పైగా భార్య ఎన్ని తప్పులు చేసినను, ఎన్ని విధాలుగా అనిశ్చితిని నెలకొల్పినను, భర్త నుండి భార్య విడాకులు ఆశించనందున ఆమేతోనే జీవితాంతం సహజీవనం చేయాలని తీర్మాణించినచో, అట్టి తీర్మాణం భర్తలపై దౌర్జన్యం చేసినట్లుగా ఉండును.

**ఉపదేశము : హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాతు వస్సలాం**

**“ మీరు నా ఈ మాటలను బహుశ ఎక్కడా విను భాగ్యము లేని ఒక వ్యక్తి వాగ్మూలాలుగా భావించి, ఆదర్శప్రాయముగా నిలుచునట్లుగా వాటిని ఆచరించుము......... ఒకవేళ మీరు ఇలా నడుచుకోలేక పోవుచున్నచో, ఆచరించలేక పోవుచున్నచో ఈ జమాఅత్‌లో చేరడం వెనుక ఉన్న మీ ఉద్ధేశం ఏమిటో నాకు తెల్పండి?. నేను చాటు మాటు మార్పును ఆశించడం లేదు. బహిర్గతమైన మార్పును ఆశిస్తున్నాను.” (మల్పూజాత్ సంపుటి 1, పుట 125)**

**SUFI AHMAD** **Jama'at Ahmadiyya Penugonda, Dist: West Godawari (Andhra Pradesh)**

Printed & Published by: Jameel Ahmed Nasir on behalf of Nigran Board of Badar. Name of Owner: Nigran Board of Badar. And printed at Fazle-Umar Printing Press. Harchowal Road, Qadian, Distt. Gurdaspur-143516, Punjab. And published at office of Weekly Badar Mohallah - Ahmadiyya, Qadian Distt. Gsp-143516, Punjab. India. Editor:Syed Rasool Niyaz